

ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :332 27 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..

కాంగ్రెస్ ర్యాలీకి మరుసటి రోజే బీజేపీ కౌంటర్!



- నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర
- అమిత్ షా పాల్గొంటారని రామచందర్‌రావు ప్రకటన
- నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ర్యాలీ
- ఎస్ఐఆర్‌పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం
- ఓటర్ల పేర్ల తొలగింపుపై రేవంత్‌రెడ్డికి బీజేపీ నేత సవాల్

తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'లోక్‌తంత్ర బచావో – అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానంగా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు.

వివరాలు 2లో

ట్రంప్ ఆదేశిస్తే.. 96 గంటల్లోనే ఇరాన్‌పై అటాక్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు అందిన 96 గంటల్లోనే ఇరాన్‌పై దాడులు చేసేందుకు పశ్చిమాసియాలో దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఓ నివేదిక ద్వారా తెలిసింది. పశ్చిమాసియా ప్రాంతంలో సమృద్ధిగా తమ దళాలను మోహరించినట్లు ఇద్దరు అధికారులు సీఎన్ఎన్ మీడియాతో తెలిపారు. ఇరానీ రేడార్లు, మిస్సైల్ లాంచర్లు మాత్రమే కాకుండా ఇతర మౌళికసదుపాయాలను టార్గెట్ చేసేందుకు అమెరికా సంసిద్ధమైనట్లు తెలుస్తోంది. దాడులు ఎప్పుడు చేయాలన్న నిర్ణయం ట్రంప్ చేతుల్లో ఉందని, ఆయన ఆదేశాలను అనుసరించి చర్యలు ఉంటాయని అమెరికా అధికారులు చెప్పారు.

మిగతా 2 లో




చెప్పాం.. చేస్తున్నాం:

'బెల్' ప్రాజెక్ట్‌పై మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ నవరత్న సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), శ్రీ సత్యసాయి జిల్లాలో భారీ రక్షణ రంగ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం సుమారు రూ. 2,500 కోట్ల మేర పెట్టుబడి పెట్టనుంది.

మిగతా 2 లో

'అర్ణాబ్' తీవ్రతను గుర్తించిన ఇస్రో శాటిలైట్..



తీర ప్రాంతాల అప్రమత్తం

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణాబ్' తుపాను అత్యంత వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుఫాను కదలికలను ఇస్రో శాటిలైట్లు స్పష్టంగా చిత్రీకరించాయి. తుపాను తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలకు రెడ్-లెవెల్ తుపాను హెచ్చరికను జారీ చేసింది. దీంతో తీర ప్రాంతాల్లో ఆందోళన మొదలైంది.వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, ఈ తుపాను సోమవారం (అక్టోబర్ 26) అర్ధరాత్రి నాటికి తీవ్ర తుపానుగా మారనుంది. అనంతరం మరింత బలపడి, అక్టోబర్ 27 నాటికి అతి తీవ్ర తుపానుగా పరిణామం చెందే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వివరాలు 2లో

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు..

తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు



- ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు
- అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం అని వ్యాఖ్య

ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

వివరాలు 2లో



స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల జోరు..

సెన్సెక్స్ 482 పాయింట్లు జంప్

-153.20 పాయింట్లు పెరిగి 22,753.20 వద్ద ముగిసిన నిఫ్టీ

- మెటల్ సూచీ 2.2 శాతం జంప్, ఫార్మా సూచీ 1.67 శాతం లాభం
- స్మాల్‌క్యాప్ సూచీ 1.38 శాతం పెరుగుదల
- లాభపడ్డ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బీఎస్ఈ లిమిటెడ్, అదానీ పోర్ట్ షేర్లు
- నష్టపోయిన శ్రీరామ్ ఫైనాన్స్, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఒడుదొడుకుల మధ్య లాభాలతో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్‌లో కొంత బలహీనత కనిపించినా, చివర్లో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు పుంజుకున్నాయి.

వివరాలు 2లో

ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు కరువు తెచ్చిందే కాంగ్రెస్ : హరీశ్ రావు



ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు కరువు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 100 రోజులు 24 గంటలు నిరాటంకంగా పట్టిసీమ మోటార్ల ద్వారా నీళ్లెత్తిరు.. గోదావరి, కృష్ణా డెల్టాలను కాపాడుకున్నరు.. అని పత్రికల్లో చదివాం.చంద్రబాబు నాయుడు 100 రోజులు పట్టిసీమ ద్వారా నీళ్లు ఎత్తి ఏపీకి కరువు లేకుండా చేశారు. మరి అదే గోదావరి నదిమీద పట్టిసీమ పైభాగంలో సమ్మక్క బ్యారేజ్ కట్టి, దేవాదుల ఫేజ్ 3 కూడా పూర్తి చేసి మీ చేతిలో పెట్టారు. మరి మీరు ఎన్ని రోజులు మోటార్లు నడిపారు. ఎన్ని గంటలు మోటార్లు నడిపారు.. ఎన్ని నీళ్లు ఎత్తారో ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మనం ఒడిసిపడితే కిందికి పట్టిసీమకు, ఆంధ్రాకు నీళ్లు పోనే పోవు కదా..మీరుఎత్తుకున్నంక మిగిలితేనే కిందికి పోవాలే. మరి 100 రోజులు 24 గంటలు పట్టిసీమ మోటార్లు నడిపి ఆంధ్రప్రదేశ్ నీళ్లు ఎత్తింది ఎట్లా..?దేవాదులలో సమ్మక్క బ్యారేజ్ నుంచి మీరు నీళ్లు ఎందుకు ఎత్తలేదని బీఆర్ఎస్ పార్టీ పక్షాన మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎల్ నినో పేరిట ప్రజలను భయపెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏం లేదని హరీశ్ రావు మండిపడ్డారు.





తుమ్మిడిహెట్టిపై గుడ్‌న్యూస్..

తెలంగాణ ప్రతిపాదనకు ఫడ్నవీస్ సానుకూలం!

2 లో



భారతీయులకు ఆస్ట్రేలియా వీసా..

అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్!

- ఆస్ట్రేలియా వీసా దరఖాస్తులకు బయోమెట్రిక్స్ తప్పనిసరి
- భారతీయులకు నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధన
- వేలిముద్రలు, ఫేషియల్ ఇమేజ్‌ను కేంద్రాల్లో సమర్పించాలి
- గుర్తింపు మోసాలను అరికట్టి, వ్యవస్థను పటిష్ఠం చేసేందుకే ఈ మార్పు
- వీసా జారీ సమయంపై ప్రభావం ఉండదని ప్రభుత్వం స్పష్టీకరణ

ప్రజావీక్షణం
దినపత్రిక

తుమ్మిడిహెట్టిపై గుడ్‌న్యూస్.. తెలంగాణ ప్రతిపాదనకు ఫడ్నవీస్ సానుకూలం!

-తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపుపై ఫడ్నవీస్ సానుకూలం

-152 మీటర్లకు పెంచాలని తెలంగాణ ప్రతిపాదన

-అధ్యయనానికి అధికారుల కమిటీ ప్రతిపాదన

-రెండు లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం

-ముంపు భూములకు పరిహారం చెల్లిస్తామని హామీ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల సాగునీటి కల నెరవేరే దిశగా కీలక ముందడుగు పడింది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచాలన్న తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. ఎత్తు పెంపుతో మహారాష్ట్రకు ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండకూడదని స్పష్టం చేస్తూనే.. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అయితే, బ్యారేజీ ఎత్తు పెంపుపై తుది నిర్ణయం తీసుకునే ముందు అన్ని అంశాలపై సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉందని అన్నారు. ముంబైలోని సహ్యాద్రి రాష్ట్ర అతిథిగృహంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం ఫడ్నవీస్‌తో సోమవారం సమావేశమైంది. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం బ్యారేజీ ఎత్తు 148 మీటర్లుగా ఉంది. అయితే, ఆ ఎత్తుతో ఆశించిన స్థాయిలో నీటిని తరలించడం సాధ్యం కాదని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే 152 మీటర్లకు పెంచాలని కోరుతోంది.

అధ్యయనానికి అధికారుల కమిటీబ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలు, పరిహారం వంటి అంశాలపై రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఫడ్నవీస్ ప్రతిపాదించారు. అవసరమైతే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలని సూచించారు. కేంద్ర జల సంఘం కూడా తన పరిధిలో సాంకేతిక అంశాలను పరిశీలించనుంది.

రెండు లక్షల ఎకరాలకు సాగునీరుతుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. గిరిజన, అటవీ ప్రాంతాల్లో సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రాజెక్టు కీలకమని రేవంత్‌రెడ్డి వివరించారు. బ్యారేజీ వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు అక్కడి నిబంధనల ప్రకారం పూర్తి పరిహారం చెల్లిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. బ్యారేజీ ఎత్తు ఖరారైతే తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించే మార్గం రూపకల్పన, భూసేకరణ వంటి పనులను వేగవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. చర్చలు సానుకూలంగా సాగినా.. నిర్మాణానికి తుది అనుమతి లభించిందని ఇప్పుడే చెప్పలేం. అధికారుల అధ్యయనం, తదుపరి చర్చల తర్వాతే దీనిపై స్పష్టత రానుంది.

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు

మొదటిపేజీ తరువాయి

అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర.. కాంగ్రెస్ ర్యాలీకి మరుసటి రోజే బీజేపీ కౌంటర్!

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామచందర్‌రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి తనతో కలిసి రావాలని, అక్కడ ఓటర్ల జాబితా నుంచి ఎన్ని పేర్లు తొలగించారో పరిశీలిద్దామని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆధారాలున్న కనీసం పది మంది ఓటర్ల వివరాలను చూపించాలని తెలంగాణ కాంగ్రెస్ మంత్రులను కోరారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను మళ్లీ చేర్చుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐఆర్‌లో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారన్న ప్రతిపక్ష వాదనలో వాస్తవాలను పరిశీలించాలని రామచందర్‌రావు అన్నారు. ఆ సంఖ్యలో మరణించినవారు, చిరునామా మారినవారు, అందుబాటులో లేనివారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్నవారు ఉన్నారని పేర్కొన్నారు.నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారీ ర్యాలీ నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, బీజేపీ ఆ ఆరోపణలను ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల కార్యక్రమాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రామచందర్‌రావు తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ ర్యాలీకి వెళ్లడంపై కూడా విమర్శలు చేశారు. రాష్ట్రంలోని 600కు పైగా మండలాల్లో 300కుపైగా మండలాలు కరవు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, హైదరాబాద్‌లో రోజుకు సుమారు 8,000 వాటర్ ట్యాంకర్లకు బుకింగ్‌లు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

'అర్ణబ్' తీవ్రతను గుర్తించిన ఇస్రో శాటిలైట్.. తీర ప్రాంతాల అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి

ఇస్రో పంపిన ఉపగ్రహ చిత్రాలలో దట్టమైన మేఘాలు, స్పష్టమైన కేంద్రకంతో ఈ తుపాను వ్యవస్థీకృతంగా బలపడుతున్నట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం ఈ తుపాను తూర్పు-మధ్య, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది విశాఖపట్నానికి ఆగ్నేయంగా సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత పశ్చిమ-వాయవ్య దిశగా కదిలి, ఆ తర్వాత వాయువ్య దిశగా తిరిగి ఏపీ తీరం వైపు ప్రయాణిస్తుందని తెలిపారు.అక్టోబర్ 28వ తేదీ ఉదయం సమయంలో ఈ తుపాను బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాంకు సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను తీరం దాటే సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, కొన్ని సమయాల్లో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

చెప్పాం.. చేస్తున్నాం: 'బెల్' ప్రాజెక్ట్‌పై మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం సుమారు 914 ఎకరాల భూమిని కేటాయించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపొందే ఈ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్స్ కాంప్లెక్స్ ద్వారా స్థానిక యువతకు ప్రత్యక్షంగా 800 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీనితో పాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. రాయలసీమలో అత్యాధునిక రక్షణ రంగ తయారీ పరిశ్రమను నెలకొల్పుతున్నామని, దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. 'చెప్పాం.. చేస్తున్నాం!' అంటూ ఈ ప్రాజెక్టు పురోగతిపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ట్రంప్ ఆదేశిస్తే.. 96 గంటల్లోనే ఇరాన్‌పై అటాక్ : అమెరికా దళాలు

మొదటిపేజీ తరువాయి

అయితే ఈ ఏడాది చివరి లోగా ఎప్పుడైనా ఆ ఆదేశం రావొచ్చు అని అన్నారు. దాదాపు మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ ఆదేశాలు అందే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. అయితే అమెరికా మిలిటరీ వ్యూహాలను ఇరానీ దళాలు సలువుగానే అర్థం చేసుకుంటున్నట్లు అమెరికా అధికారులు అంగీకరించారు. కానీ ఈ సారి విస్తృత స్థాయిలో టార్గెట్లను సెట్ చేసినట్లు పెంటగాన్ చెబుతోంది. ఇరానీ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మిలిటరీ సైట్స్, న్యూక్లియర్ ఫెసిలిటీలను టార్గెట్ చేయాలని భావిస్తున్నట్లు యూఎస్ సెంట్రల్ కమాడ్ చెప్పింది.మధ్యంతర ఎన్నికల తర్వాత చేపట్టబోయే వ్యూహాల గురించి ఇంకా ట్రంప్ ఆలోచన చేయలేదని మీడియా సంస్థతో ఆ అధికారులు వెల్లడించారు. వైట్‌హౌజ్ మాత్రం ఈ నివేదికపై స్పందించలేదు.

స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల జోరు.. సెన్సెక్స్ 482 పాయింట్లు జంప్

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా మెటల్, ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడంతో మార్కెట్లకు బలం చేకూరింది.బీఎస్ఈ సెన్సెక్స్ 482 పాయింట్లు (0.66 శాతం) పెరిగి 73,606.75 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 153.20 (0.68 శాతం) లాభంతో 22,753.20 వద్ద ముగిసింది.మెటల్ షేర్లు మార్కెట్ ర్యాలీకి ప్రధానంగా దోహదపడ్డాయి. నిఫ్టీ మెటల్ సూచీ 2.2 శాతం ఎగబాకింది. ఫార్మా షేర్లలోనూ కొనుగోళ్లు వెల్లువెత్తడంతో నిఫ్టీ ఫార్మా సూచీ 1.67 శాతం పెరిగింది. హెల్త్‌కేర్ షేర్లు కూడా లాభాలు నమోదు చేశాయి. మరోవైపు మీడియా, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.విస్తృత మార్కెట్లలోనూ సానుకూల ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.19 శాతం పెరగగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.38 శాతం లాభపడింది. ఉదయం బలహీనంగా ఉన్న ఈ షేర్లు చివర్లో కోలుకోవడంతో మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడింది.నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బీఎస్ఈ లిమిటెడ్, అదానీ పోర్ట్స్ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. మరోవైపు శ్రీరామ్ ఫైనాన్స్, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ నష్టపోయిన షేర్ల జాబితాలో ఉన్నాయి.నిఫ్టీ 22,600 పైన నిలదొక్కుకుంటే 22,800--22,900 స్థాయిల దిశగా కదిలే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషించారు. అయితే, 22,800 పైన నిలకడగా ముగిస్తేనే మార్కెట్ ఊపునకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు. మరోవైపు ఇండియా వీఐఎక్స్ 17.12 వద్ద ఉండటం మార్కెట్లో ఒడిదొడుకులు కొనసాగే అవకాశాలున్నాయని సూచిస్తోంది. అందువల్ల సూచీలు లాభాల్లో ముగిసినా, తదుపరి ట్రేడింగ్‌లోనూ అప్రమత్తత అవసరమని నిపుణులు భావిస్తున్నారు.

ముఖ్యమంత్రిగా మళ్లీ కెసిఆర్ కావాలంటూ ఆల వీర అభిమాని పాదయాత్ర..

దేవరకద్ర అక్టోబర్ 26 ప్రజా వీక్షణం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా మళ్ళీ కేసీఆర్ కావాలని కోరుతూ సోమవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వీర అభిమాని నరసింహ పాదయాత్ర గజ్వేల్ వరకు చేపట్టారు. దేవరకద్ర మండలం గూరకొండ గ్రామానికి చెందిన చిన్న నరసింహ అనే యువకుడు గజ్వేల్ వరకు పాదయాత్ర చేపట్టారు. దేవరకద్ర మండల కేంద్రంలో ఘనంగా స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు.కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని, కేసీఆర్ పాలనలో మాత్రమే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రంలో కొనసాగుతున్న నియంతపాలన పోవాలని, సీఎంగా కేసీఆర్ మళ్ళీ రావాలని కోరుతూ ఈ పాదయాత్ర ద్వారా తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నానని బీఆర్ఎస్ కార్యకర్త నరసింహ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు, మాజీ పట్టణ అధ్యక్షులు మున్నూరు బాలరాజ్, నాయకులు చల్మారెడ్డి, సత్యం సాగర్, భార్గవ్, కెంగూరి యాదయ్య, కెంగూరి రవితేజ, కజ్జం సతీష్, గుంతపల్లి ఆంజనేయులు, రాజు, బాలు, అర్జున్, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





భారతీయులకు ఆస్ట్రేలియా వీసా.. అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్!

మొదటిపేజీ తరువాయి

ఆస్ట్రేలియా వెళ్లాలనుకునే భారతీయ విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులకు ఇది ముఖ్యమైన అప్‌డేట్. ఆ దేశ ప్రభుత్వం వీసా దరఖాస్తుల ప్రక్రియలో కీలక మార్పులు చేసింది. వీసా వ్యవస్థను మరింత సురక్షితంగా, పటిష్ఠంగా మార్చే లక్ష్యంతో భారత్‌లోని దరఖాస్తుదారులకు బయోమెట్రిక్ వివరాల సేకరణను తప్పనిసరి చేసింది. ఈ కొత్త నిబంధనలు నేటి (అక్టోబర్ 26) నుంచే అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం కొత్తగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు తమ వేలిముద్రలతో పాటు 'ఫేషియల్ ఇమేజ్' కూడా అందించాల్సి ఉంటుంది.ఈ ప్రక్రియ కోసం దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆస్ట్రేలియా హైకమిషన్ స్పష్టం చేసింది. బయోమెట్రిక్స్ అందించాల్సిన అవసరం ఉన్నవారికి ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ అఫైర్స్ నుంచి అధికారికంగా ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందుతుంది. ఆ తర్వాత వారు దేశవ్యాప్తంగా ఉన్న 16 వీఎఫ్ఎస్ గ్లోబల్ కేంద్రాల్లో ఒకదానికి వెళ్లి తమ బయోమెట్రిక్ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అర్హులైన కొందరు 'ఆస్ట్రేలియన్ ఇమ్మి యాప్' ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేసే వెసులుబాటు కల్పించారు.గుర్తింపు మోసాలను అరికట్టడం, చట్టబద్ధమైన దరఖాస్తుదారుల వివరాలకు భద్రత కల్పించడం, వలస వ్యవస్థ సమగ్రతను కాపాడటమే ఈ మార్పుల ముఖ్య ఉద్దేశమని ఆస్ట్రేలియా ప్రభుత్వం తెలిపింది. బయోమెట్రిక్స్ సేకరణ వల్ల వీసా ప్రాసెసింగ్ సమయంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని, అయితే దరఖాస్తుదారులు తమకు ఈ-మెయిల్ అందిన వెంటనే ఆలస్యం చేయకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. అధికారిక లేఖ రాకుండా అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవద్దని కూడా స్పష్టం చేసింది.ఇప్పటికే దాదాపు 60 దేశాల్లో ఆస్ట్రేలియా ఈ బయోమెట్రిక్స్ విధానాన్ని అమలు చేస్తోంది. తాజాగా ఈ జాబితాలో భారత్‌ను కూడా చేర్చింది. దరఖాస్తుదారుల నుంచి సేకరించిన సమాచారాన్ని ఆస్ట్రేలియా, భారత చట్టాలకు అనుగుణంగా అత్యంత భద్రంగా, ఎన్‌క్రిప్టెడ్ పద్ధతిలో నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. ఆస్ట్రేలియాలో భారత సంతతి ప్రజలు రెండో అతిపెద్ద ప్రవాస సమాజంగా ఉండగా.. 2021 జనాభా లెక్కల ప్రకారం అక్కడ దాదాపు 9.76 లక్షల మంది భారత మూలాలు ఉన్నవారు నివసిస్తున్నారు. అలాగే, లక్షలాది మంది భారతీయ విద్యార్థులు ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న నేపథ్యంలో ఈ మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

శ్రీవాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం..

దేవరకద్ర, అక్టోబర్ 26 ప్రజావిక్షణం

ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ దమయతి గోవర్ధన్ రెడ్డి, పేర్కొన్నారు. సోమవారం వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ప్రాంగణంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు.. దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, నరసింహ రెడ్డి, బాలరాజు, కౌన్సిలర్ బీరప్ప,హరికృష్ణ, చంద్రయ్య బుచ్చన్న, శ్రీనివాసులు, సంతోష్, చే న్నారెడ్డి,జగన్, సత్యనారాయణ, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
27 మంగళవారం అక్టోబర్ 2026
3
www.prajaveekshanam.in

దేవులపల్లి బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో...

తల్లిదండ్రుల సమావేశం షెడ్యూల్ విడుదల చేసిన స్కూల్ చైర్మన్ టి. దుర్గయ్య!లి

- విద్యార్థుల క్రమశిక్షణ, అభ్యసన ప్రగతిపై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన

- తరగతుల వారీగా భేటీలు.. విధిగా హాజరుకావాలని కోరిన స్కూల్ చైర్మన్ టి. దుర్గయ్య

జంగారెడ్డిగూడెం అక్టోబర్ 26(ప్రజా వీక్షణం):

పిల్లల ఉజ్వల భవిష్యత్తు, వారి చదువులో పురోగతి మరియు దైనందిన క్రమశిక్షణపై తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు జంగారెడ్డిగూడెం మండల పరిధిలోని దేవులపల్లిలో ఉన్న బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రత్యేకంగా 'పేరెంట్స్ మీటింగ్' (తల్లిదండ్రుల సమావేశం) నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల చైర్మన్ టి. దుర్గయ్య వెల్లడించారు.విద్యార్థులు పాఠశాలలో నేర్చుకుంటున్న తీరును, వారి ప్రవర్తనను తల్లిదండ్రులు ఇంట్లో కూడా గమనించేలా మార్గనిర్దేశం చేయడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఉంటేనే పిల్లలు చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి నెల తరగతుల వారీగా ఈ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.

సమావేశాల షెడ్యూల్ వివరాలు ప్రకారం :

ప్రతి నెల 26వ తేదీ (ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు): పాఠశాలలోని



చిన్నారులైన నర్సరీ, ఎల్.కె.జి, యూ.కె.జి తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుంది. ప్రాథమిక దశలోనే పిల్లల అలవాట్లను ఎలా తీర్చిదిద్దాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చిస్తారు.అలాగే ప్రతి నెల 27వ తేదీన : ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న 1, 2, 3, 4 మరియు 5 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సమావేశం ఉంటుంది. పిల్లల హోమ్‌వర్క్, చదువుపై శ్రద్ధ పెట్టాల్సిన విధానాలపై ఉపాధ్యాయులు సూచనలు ఇస్తారు.అంతేకాకుండా ప్రతి నెల 28వ తేదీ న కూడా ఉన్నత ప్రాథమిక స్థాయికి చెందిన 6 మరియు 7 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సమావేశం నిర్వహించబడుతుంది. ఈ వయస్సులో పిల్లల మానసిక ప్రవర్తన, అభ్యసన శైలి మరియు భవిష్యత్తు ప్రణాళికలపై చర్చిస్తారు.పిల్లల చదువు పట్ల బాధ్యతగా వ్యవహరించే ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఈ సమావేశాలకు ఎటువంటి అసౌకర్యాలకు తావులేకుండా సమయానికి విధిగా హాజరుకావాలని చైర్మన్ టి. దుర్గయ్య పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు మరియు యాజమాన్యంతో కలిసి పిల్లల భవిష్యత్తు కోసం ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డా. ఎన్.టి.ఆర్. వ్యవసాయ ఇంజినీరింగ్ మరియు సాంకేతిక కళాశాలలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

బాపట్ల : అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన డా. ఎన్.టి.ఆర్. వ్యవసాయ ఇంజినీరింగ్ మరియు సాంకేతిక కళాశాల బాపట్లలో సోమవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జ్ అసోసియేట్ డీన్ డా. జి. రవి బాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆదికవి మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను, ఆయన రచించిన మహోన్నత ఇతిహాసం రామాయణం యొక్క గొప్పతనాన్ని వివరించారు. మహర్షి వాల్మీకి బోధించిన సత్యం, ధర్మం, కరుణ, త్యాగం, క్రమశిక్షణ మరియు నైతిక విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ప్రాముఖ్యమైనవని పేర్కొన్నారు.విద్యార్థులు మహర్షి వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మంచి ఆలోచనలు, క్రమశిక్షణ, నిజాయితీ మరియు ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యలో రాణించడంతో పాటు నైతిక విలువలను పాటిస్తూ, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఉద్బోధించారు. రామాయణంలోని ఆదర్శాలు నేటి యువతకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని మహర్షి వాల్మీకి నివాళులర్పించారు. మహర్షి వాల్మీకి ఆశయాలను ఆచరణలో పెట్టి, సమాజ శ్రేయస్సుకు మరియు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



కొయ్యలగూడెం ఎంపీటీసీ సెగ్మెంట్-2లో హోరాహోరీగా వైయస్సార్‌సీపీ ప్రచారం: జోరు పెంచిన అభ్యర్థి పూలపల్లి రవికుమార్



-"గడపగడపకూ రవికుమార్" పేరుతో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల మద్దతు కోరిన ఫ్యాన్ గుర్తు అభ్యర్థి

-సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి

కొయ్యలగూడెం మండలం అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పరిధిలోని పోలవరం నియోజకవర్గం లో ఉన్న కొయ్యలగూడెం మండలంలో ఎంపీటీసీ సెగ్మెంట్-2 పరిధిలో ఎన్నికల రాజకీయం మరింత వేగంగా మారింది.వైస్సార్సీపీ పార్టీ తరఫున బరిలో నిలిచిన ఎంపీటీసీ అభ్యర్థి పూలపల్లి రవికుమార్ తన ప్రచార జోరును మరింత పెంచారు. ఇందులో భాగంగా సోమవారం నాడు ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సెగ్మెంట్‌లోని ప్రతి గడపకూ వెళ్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఉదయం నుంచే ప్రారంభమైన ఈ ప్రచారంలో రవికుమార్ ప్రతి ఇంటి గుమ్మానికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ వివరించారు.ఈ సందర్భంగా ప్రచారంలో రవికుమార్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. తాను గెలుపొందిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమాన్ని కాపాడే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో వైయస్సార్‌సీపీకి అఖండ విజయాన్ని అందించాలని, బ్యాలెట్ పేపర్‌పై ఉన్న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని రవికుమార్ ఓటర్లను అభ్యర్థించారు. అభ్యర్థి ప్రచార తీరు, ప్రజలతో ఆయన మమేకమవుతున్న వైనం చూసి స్థానిక ప్రజలు, వృద్ధులు, మహిళలు ఘన స్వాగతం పలుకుతూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, యువత మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉత్సాహంగా పాల్గొని రవికుమార్ విజయమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేశారు. ఈ భారీ ప్రచారంతో కొయ్యలగూడెం సెగ్మెంట్‌లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా మార్మోగింది.

రోడ్డు డ్రైనేజ్ నిర్మించట కొరకు సర్వే

దేవరకద్ర అక్టోబర్ 24 ప్రజా విక్షణం

మున్సిపాలిటీలో 11 వార్డులోని బాలాజీ నగర్, బిసి కాలనీ,అయినా అవసరమైన చోట రోడ్డు పనులు మరియు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయడం కొరకై అధికారులు సర్వే చేశారు. సర్వే పూర్తి అయిన తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్ రాగ కొండల్,సర్వే అధికారులు మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.



భాషిత జూనియర్ కళాశాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

- అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే భారీ ఆందోళనలు చేపడతాం

-విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

- ఎన్ఎస్‌యూఐ నాయకుల హెచ్చరిక

బోయిన్ పల్లి: అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చింతల్‌లోని ఐడీపీఎల్ పరిధిలో ఉన్న భాషిత జూనియర్ కళాశాల వ్యవహారంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టాలని జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ఎస్‌యూఐ) నాయకులు డిమాండ్ చేశారు. కళాశాలలో నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నట్లు విచారణలో తేలితే, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఎన్ఎస్‌యూఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ కలిసి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తూ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. భాషిత జూనియర్



కళాశాల నిర్వహణపై అన్ని కోణాల్లో విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. విద్యాసంస్థలు నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నాయో లేదో అధికారులు పరిశీలించాలని, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చట్టప్రకారం కళాశాలను మూసివేసేందుకు కూడా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

-- అధికారులు స్పందించకపోతే భారీ ఆందోళనలు.....

తమ వినతిపై అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం ఎదుట, ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని విరమించబోమని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే పరిస్థితులను ఎన్ఎస్‌యూఐ సహించబోదని, విద్యార్థుల హక్కులకు భంగం కలిగితే అండగా నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఈ సమస్యపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు."న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. విద్యార్థులకు న్యాయం కల్పించే వరకు ఎన్ఎస్‌యూఐ వెనక్కి తగ్గదు" అని నాయకులు స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎన్ఎస్‌యూఐ నాయకులు ప్రకటించారు.

వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు..

పట్టించుకోని అధికారులు..

దేవరకద్ర అక్టోబర్ 26 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో గత వారం రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అధికారులకు చెప్పిన కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి వెంటనే మిషన్ భగీరథ నీరు వృధాగా పోకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



GENERAL NEWS

27 మంగళవారం అక్టోబర్ 2026

4

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం

దినపత్రిక

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో వడ్డీ రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 26 (ప్రజా వీక్షణం)

పెంటపాడు మండలం వెస్ట్ విప్పర్రు గ్రామంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. నవంబరు 3న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకుని పార్టీ అభ్యర్థులకు మద్దతునివ్వాలని కోరారు. పెంటపాడు జడ్పీటీసీ అభ్యర్థి నల్లమిల్లి విజయ్ ఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి చినిమిల్లి వెంకయ్యలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. ప్రజల మద్దతుతో అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తుఫాను ముప్పు పొంచి ఉంది: వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి, తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి - - ఎస్ఐ ఎం. జయబాబు హెచ్చరిక



-అలాగే ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలి.

-చట్టం తన పని తాను చేస్తుంది: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, మద్యం లేదా డబ్బులు పంచినా, బెదిరింపులకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు.

-ముందుగా తుఫాను హెచ్చరికలు: ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణే మా లక్ష్యం -- అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎం. జయబాబు పిలుపు

టి.నరసాపురం, ఆగస్టు 26:(ప్రజా వీక్షణం)

రాష్ట్రంలో మరియు పరిసర ప్రాంతాల్లో వాతావరణ శాఖ నుంచి వస్తున్న తుఫాను హెచ్చరికల నేపథ్యంలో, ఏలూరు జిల్లాలోని టి.నరసాపురం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానిక సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఎం. జయబాబు సూచించారు. వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ఎవరూ తేలికగా తీసుకోవద్దని ఆయన హెచ్చరించారు.తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు :వర్షాలు మరియు ఈదురుగాలులు వీచే సమయంలో ఎవరూ పొలాల్లో, పుంతల్లో ఒంటరిగా ఉండవద్దు.పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ చెట్ల క్రింద ఆశ్రయం పొందవద్దు.విద్యుత్ తీగలు తెగిపడే అవకాశాలు మరియు షాక్‌లు కొట్టే ప్రమాదం ఉన్నందున విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని తెలిపారు.అత్యవసర సేవల కోసం పోలీస్ శాఖ సిద్ధం: ఎలాంటి విపత్కర పరిస్థితులు లేదా అత్యవసర అత్యున్నత కేసులు ఎదురైనా ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, వెంటనే ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్లకు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. తోటి మనుషులకు ఆపద కలిగినప్పుడు సేవా దృక్పథంతో ముందుకు వచ్చి ఆదుకోవాలని మానవతా దృక్పథంతో పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్ఐ జయబాబు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, కూలీలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు : ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో, ప్రజలు అత్యంత బాధ్యతాయుతంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకోవాలని టి.నరసాపురం ఎస్ఐ ఎం. జయబాబు కోరారు. మండలంలోని రైతులు, యువకులు మరియు ప్రజలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఎన్నికల వేళ పాటించాల్సిన నియమ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్నపాటి గొడవలకు, అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకూడదని స్పష్టం చేశారు.ప్రతి ఒక్క పౌరుడు తమ అమూల్యమైన ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు.అలాగే ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారానే బలమైన నాయకులను ఎన్నుకుని, స్థానిక ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలమని తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు: కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని ఎస్ఐ ఎం. జయబాబు ఈ సభ ముఖంగా స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో, సజావుగా ఎన్నికలు జరిగేలా చూసేందుకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఎవరైనా అభ్యర్థులు లేదా వ్యక్తులు ఓటర్లను బెదిరింపులకు గురిచేసినా, లేదా ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా మద్యం, డబ్బులు లేదా ఇతర వస్తువులు పంచినా చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల వేళ ఎలాంటి సమస్య తలెత్తినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఎవరైనా ప్రవర్తించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు మరియు స్థానిక పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల నిబంధనలకు కట్టుబడి ఉంటామని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

అర్నాబ్ తుఫాను హెచ్చరిక: యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి!

- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: మంత్రి కొలుసు పార్థసారథి

- అధికారులతో సమీక్షా సమావేశంలో స్పష్టం చేసిన గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి

ఏలూరు జిల్లా / నూజివీడు అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)



రాష్ట్రంలో ముంచుకొస్తున్న 'అర్నాబ్ తుఫాను' నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. సోమవారం అధికారులతో నిర్వహించిన వర్చువల్ సమీక్షలో తుఫాను ముందస్తు ఏర్పాట్లు, సహాయక చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.తుఫాను కారణంగా భారీ వర్షాలు, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలి.అలాగే ప్రజల ప్రాణాలు, ఆస్తులతో పాటు పశుసంపద, పంటలకు నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. వరద నీటిలో మునిగిన పంటలను కాపాడుకునే మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలి.వాగులు, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి, వరద నీరు సాఫీగా సాగిపోయేలా చర్యలు చేపట్టాలి.పెనుగాలులకు కూలిన చెట్లు, తెగిపడిన విద్యుత్ వైర్లను తక్షణమే తొలగించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలి. కూలిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి సిబ్బంది సిద్ధంగా ఉండాలి.అంతేకాకుండా తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ మరియు రవాణా వ్యవస్థలకు ఎక్కడైనా అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి. అవసరమైన చోట ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.రెవెన్యూ, వైద్య, రవాణా, పోలీసు, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు.

'అభివృద్ధే మా ధ్యేయం.. కూటమి జెండా ఎగరడం ఖాయం":

ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్





-జంగారెడ్డిగూడెంలో హోరెత్తిన కూటమి ప్రచారం..

-అంబికా హోటల్ నుండి మసీదు సెంటర్ వరకు భారీ ర్యాలీ!

జంగారెడ్డిగూడెం అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం):

జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఎన్నికల పోరు మునుపెన్నడూ లేనివిధంగా రంజుగా మారింది. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థితో పాటు 32 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కూటమి శ్రేణులు రంగంలోకి దిగాయి. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరికీ మద్దతుగా ఎమ్మెల్యే స్వయంగా రంగంలోకి దిగి ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించడం పట్టణంలో రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.అంబికా హోటల్ వద్ద ప్రారంభమైన కూటమి ఎన్నికల ప్రచార ర్యాలీ పట్టణ వీధుల్లో అట్టహాసంగా సాగింది. సుమారు మూడు కిలోమీటర్ల మేర సాగిన ఈ భారీ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కదిలివచ్చారు. అంబికా హోటల్‌లో ప్రారంభమైన ఈ ర్యాలీ.. మసీదు సెంటర్, భగత్ సింగ్ సెంటర్, చింతల బజార్, సిటీ కేబుల్ సెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్, గంగానమ్మ గుడి సెంటర్ మీదుగా తిరిగి మసీదు సెంటర్ వరకు కొనసాగింది. దారి పొడవునా స్థానిక ప్రజలు, యువకులు, వ్యాపారులు మరియు మహిళలు కూటమి నాయకులకు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ కూటమి నాయకులకు బ్రహ్మరథం పట్టారు. ఈ భారీ జనసంద్రాన్ని చూసి ఎన్నికల రాజకీయాల్లో కూటమి హవా ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రసంగిస్తూ.. జంగారెడ్డిగూడెం పట్టణ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "పట్టణంలోని ప్రతి వార్డులో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తాం. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తాం." అంటూ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు.అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి బలపరిచిన చైర్ పర్సన్ అభ్యర్థిని, అలాగే 32 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించి, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో కూటమి జెండాను రెపరెపలాడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు, చింతలపూడి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మండల, పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు ఈ ప్రచారంలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
27 మంగళవారం అక్టోబర్ 2026
5
www.prajaveekshanam.in

అనంతపురం మేయర్ అభ్యర్థిగా చెన్నంపల్లి కిషోర్ బాబుని గెలిపించండి..

అనంతపురంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం విస్తృత ప్రచారం.

అనంతపురం : అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

అనంతపురం నగర అభివృద్ధి నవతరం పార్టీ మేయర్ అభ్యర్థి చెన్నంపల్లి కిషోర్ బాబు తోటే సాధ్యమని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. అనంతపురంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతపురం పట్టణంలో భూగర్భ డ్రైనేజీ సమస్య ఎంతో కాలంగా పరిష్కారం కాకుండా ఉండిపోయింది అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం ముందుకు వెళ్తాయని ఆశించినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అనే చందంగా ఉండటం ఎంతో బాధ కలిగించిందన్నారు. అనంతపురం పట్టణంలో పారిశుద్ధ్య సమస్య,నిరుద్యోగ సమస్య, రోడ్ల నిర్వహణ సమస్య,వీధి దీపాల నిర్వహణ సమస్య,ఈ ప్రభుత్వంలో కూడా మెరుగు కాకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం నిలబెట్టిన అభ్యర్థి కంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థి కంటే నవతరం పార్టీ నిలబెట్టినటువంటి కిషోర్ బాబుకి అనంతపురంలో ఉన్న అన్ని సమస్యలు తెలుసని సమస్యలు పరిష్కారం కోసం పోరాడే ఒకే ఒక్క వ్యక్తి చెన్నంపల్లి కిషోర్ బాబు అని రావు సుబ్రహ్మణ్యం అన్నారు. నవతరం పార్టీ గుర్తు అయిన కొబ్బరికాయ గుర్తు మీద ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తోటి చెన్నంపల్లి కిషోర్ బాబుని గెలిపించాలని అనంతపురం ఓటర్లకి విజ్ఞప్తి చేశారు. కిషోర్ బాబు తండ్రి తాత అనంతపురం ప్రజలకి ఎంతో కాలం నుండి అండగా ఉన్నారనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు మునగాల సునీల్ కుమార్, రాయలసీమ




అధ్యక్షులు గాజుల మురళీకృష్ణ రాయల్ నాయకత్వంలో నవతరం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకి దూసుకువెళుతుంది అన్నారు. బిజెపి నుండి పోటీ చేసిన అభ్యర్థి స్థానికుడు కాకపోయినా బలవంతంగా అనంతపురం పై వలస పక్షిలా వచ్చి వాలేరన్నారు. ఇక వైఎస్ఆర్సిపి అభ్యర్థి గురించి చెప్పాలంటే గత ప్రభుత్వంలో జగన్ సృష్టించిన అరాచకాల వల్ల 11 సీట్లకే పరిమితం అయిపోయి ఇప్పుడు ప్రజల ముందుకు రాలేని దయనీయమైన స్థితిలో అభ్యర్థి ఉన్నారని అన్నారు.
నవతరం పార్టీ మేయర్ అభ్యర్థి కిషోర్ బాబు మాట్లాడుతూ అనంతపురం నగరంలోని అన్ని సమస్యల పట్ల తనకు అవగాహన ఉందని తనను గెలిపిస్తే ప్రతి ఇంటిలో పెద్ద కొడుకులా నిలబడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్న అన్నారు.మునగాల సునీల్ కుమార్ గాజుల మురళీకృష్ణ రాయల్ ఆధ్వర్యంలో కోలాహలంగా జరిగిన నవతరం పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కార్యక్రమంలో నవతరం పార్టీ నేతలు దామర్ల ప్రకాష్ బాబు,కోనూరి హరికృష్ణ, కొండబోయిన పూర్ణచంద్రరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు జి నరసింహ రాజు, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ , ఉమెన్స్ వింగ్ నగర అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మి నరసమ్మ , నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్షావలి,నగర ఎస్సీ సెల్ కార్యదర్శి రమేష్ గాంధీ,నగర యువజన విభాగం కార్యదర్శి రాజేష్ , జిల్లా లీగల్సెల్ అడ్వైజర్ రామావత్ బాలాజీ నాయక్ ఢ బాబయ్య ,నగర మహిళా కార్యదర్శి రాజేశ్వరి,నగర ఓసీ సెల్ కార్యదర్శి సురేష్ గారు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ సామాన్యుల విజయగాథలకు జాతీయ వేదిక



నిజామాబాద్ అక్టోబర్ 25,(ప్రజా వీక్షణం) ప్రతినిధి:

సామాన్యుల విజయ గాథలకు జాతీయవేదికగా “మన్ కీ బాత్” నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం దేశ ప్రధాని నరేంద్రమోదీ‘మన్ కీ బాత్’ 139వ ఎపిసోడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ ప్రజలకు కృషి, సేవా స్ఫూర్తి, ఆవిష్కరణలు, దేశీయ ప్రతిభను దేశవ్యాప్తంగా పరిచయం చేయడం కార్యక్రమ ప్రత్యేకత అని తెలిపారు. 12 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న మన్ కీ బాత్ ప్రజలకు, ప్రధానమంత్రికి మధ్య ఒక ఆత్మీయ వారధిగా నిలిచిందన్నారు. ఈ ఎపిసోడ్ లో పంజాబ్‌లోని మాల్వా ప్రాంతంలో సహజ పత్తి సాగును ప్రోత్సహిస్తున్న ‘నవ్–త్రింజన్’ కార్యక్రమాన్ని ప్రధాని ప్రశంసించడం విశేషమని పేర్కొన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పునరుద్ధరించడంతో పాటు, చేనేత నైపుణ్యాలను భావితరాలకు అందించడం, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలు ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయని వివరించారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని హేవల్ నదిని పునరుజ్జీవింపజేయడానికి స్థానిక ప్రజలు, అధికారులు కలిసి చేపట్టిన వర్షపు



నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, మొక్కల పెంపకం కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించడం పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తోందన్నారు.రాబోయే దీపావళి పండుగ సందర్భంగా స్థానిక కళాకారులు, చేతివృత్తుల వారు, చిన్న వ్యాపారులు తయారు చేసిన స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని ఇచ్చిన పిలుపు ప్రతి భారతీయుడు ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.‘మన్ కీ బాత్’ కేవలం రేడియో కార్యక్రమం మాత్రమే కాదని, దేశంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను కోట్లాది మందికి పరిచయం చేసే గొప్ప వేదిక అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుధీర్, నాయకులు పవన్ ముందడ, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళికకు న్యాయం చేయాలి - ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

ఆసిఫాబాద్ డిపో ఎదుట ధర్నా

ఆసిఫాబాద్, అక్టోబర్ 26, (ప్రజా వీక్షణం)

కండక్టర్ ప్రవళికపై జరిగిన దాడికి నిరసనగా ఆదివారం (ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ డిపో ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ, బస్సులో విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్ ప్రవళికను ఒక ప్రయాణికురాలు తోసివేయడం వల్ల ఆమె కిందపడి కాలుకు తీవ్ర గాయమైందన్నారు. ఇది ముమ్మాటికీ దాడేనని, విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేయడం చట్టరీత్యా నేరమన్నారు.మహిళా ఉద్యోగులకు కనీస భద్రత లేకపోతే ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఇలాంటి ఘటనలను చూస్తూ ఊరుకోవద్దన్నారు. ఆర్టీసీ దీచీూ సెక్షన్ 121, 122 మరియు 133 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బాధితురాలు ప్రవళికకు మెరుగైన వైద్యం అందించాలని, దాడి చేసిన ప్రయాణికురాలిని వెంటనే శిక్షించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.“ఈరోజు ప్రవళికకు జరిగితే రేపు మరో ఉద్యోగికి జరుగుతుంది. కాబట్టి నిందితురాలిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. బాధితురాలికి పూర్తి వైద్య సహాయం, వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి. విధుల్లో ఉన్న ఉద్యోగులందరికీ రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో టీజీ ఆర్టీసీ ఆసిఫాబాద్ డిపో ప్రెసిడెంట్ మల్లికార్జున్, కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ప్రేమల, కేజే రావు, సుప్రీత్, అత్తరోద్దీన్ తో పాటు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీ లింగాపురం ఎంపీటీసీ-1 గా ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పబ్బు శివ మల్లేశ్వరి భారీ విజయం సాధించాలి: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు!

-పబ్బు శివ మల్లేశ్వరి గెలుపు - టీ నర్సాపురం ప్రగతికి ముద్ర!

- మన ఓటు కూటమికి.. మన ఓటు అభివృద్ధికి!” గాజు గ్లాసు గుర్తుకే మన మొదటి ప్రాధాన్యం!”లిలి

టీ.నరసాపురం, అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

మన ఓటు కూటమి అభివృద్ధికి, మన భవిష్యత్తు భద్రతకు శ్రీకారం చుట్టే సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న ఈ తరుణంలో ఇప్పుడు ఏలూరు జిల్లాలోని టీ నర్సాపురం మండలంలో ఎంపీటీసీ -1 స్థానంపై అందరి చూపు నిలిచింది. కుల, మతాలకు అతీతంగా, ప్రజల కష్టాలు తెలిసిన, అందరికీ అందుబాటులో ఉండే మన ప్రాంతపు ఆడబిడ్డ పబ్బు శివ మల్లేశ్వరిని కూటమి అధికారిక అభ్యర్థిగా బరిలోకి దించారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్వయంగా తమ చేతుల మీదుగా బీఫామ్ అందజేసి ఆశీర్వదించిన పబ్బు శివ మల్లేశ్వరిని, భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సేవా భావంతో ముందుకు వస్తున్న ఈ నాయకురాలిని గెలిపించడం అంటే మన ఊరి అభివృద్ధిని మనమే స్వాగతించడమే! ఈ ఎన్నికల్లో మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, అభ్యర్థి పేరు పబ్బు శివ మల్లేశ్వరి కాగా, ఓటు వేయాల్సిన గుర్తు ‘గాజు గ్లాసు’ మరియు మన నినాదం “ఆడబిడ్డకే మన ఓటు – అభివృద్ధికే మన మద్దతు!”. “చంద్రబాబు నాయకత్వం – పవన్ కళ్యాణ్ పోరాటం – మోదీ మద్దతు” – ఈ ముగ్గురు అగ్రనేతల ఆశీస్సులతో మన రాష్ట్రాన్ని, మన పల్లెలను బంగారు బాటలో నడిపించేందుకు కూటమి అభ్యర్థి పబ్బు శివ మల్లేశ్వరిని భారీ మెజారిటీతో గెలిపించాలి. టీ నర్సాపురం ఎంపీటీసీ –1 లో కూటమి జెండా సగర్వంగా ఎగరాలి, అభివృద్ధి పరుగులు పెట్టాలి. మన పల్లెలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలన్నా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నా కూటమితోనే సాధ్యమవుతుంది. ఓటర్లందరికీ విజ్ఞప్తి! ఎన్నికల రోజున గాజు గ్లాసు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, పబ్బు శివ మల్లేశ్వరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అంతేకాకుండా ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొని మన ఊరి అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని ప్రజలని కోరారు.



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

కడియద్ద గ్రామంలో ఎన్నికల అవగాహన సమావేశం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 26 (ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని తాడేపల్లిగూడెం రూరల్ సీఐ బి. శ్రీనివాసరావు సూచించారు. తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కడియద్ద గ్రామంలో సోమవారం గ్రామ పెద్దలు, ప్రజలతో గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.రవి కుమార్ అధ్యక్షతన ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి, నిబంధనలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలు, ఘర్షణలకు తావివ్వకూడదని, ప్రలోభాలకు గురికావడం లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వివరించారు. గ్రామీణ ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు, సమస్యాత్మక పరిస్థితులపై గ్రామ పెద్దలు, ప్రజలతో చర్చించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని వివరించారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

భారత్ మాల లిస్టులోపేరు నమోదు చేయండి..

ప్రజావాణిలో బాధితుడు ఫిర్యాదు..

దేవరకద్ర అక్టోబర్ 26 ప్రజా విక్షణం

భారత్ మాల లిస్టులో తమ పేరును నమోదు చేయాలని అధికారులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామానికి చెందిన దోమ హరికాంత్,ఫిర్యాదు చేశారు. దొంత సరిత ఆమె భర్త వెంకటేష్, మక్తల్ గ్రామము, అయితే మండల పరిధిలోని పెద్ద గోపాలపురం గ్రామ శివారులో 59/5 లో0-08 గుంటల భూమి ఉన్నది. ఈ భూమి భారతమాలలో పోతున్నది. భారతమాలలో ఈ భూమి పోయినప్పటి నుంచి ఇప్పటివరకు ఇలాంటి నష్టపరిహారం రాలేదు అందుకు లిస్టులో పేరు కూడా రాలేదని బాధితుడు ఆరోపించారు. భారత్ మాలలో పోయిన భూములు ఉన్నవారికి అందరి కికూడా డబ్బులు రావడం జరిగింది. ఇప్పటివరకు మాకు ఎలాంటి డబ్బులు కూడా అందలేదని ఆయన తెలిపారు. ఈ విషయమై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా కూడా ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే భారత్ మాలలో తమ పేరును లిస్టులో పెట్టాలని వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ హర్షద్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



అర్నబ్ తుఫాన్.. బీచ్‌లు మూసివేత

జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

బాపట్ల : అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

అర్నబ్ తుఫాన్ ముప్పు నేపథ్యంలో అక్టోబర్ 27 నుంచి తదుపరి ఆదేశాలు వెలువడే వరకు బాపట్ల జిల్లాలోని బీచ్‌లను మూసివేస్తున్నట్లు ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. తీర ప్రాంతాలకు పర్యాటకులు, సందర్శకులు వెళ్లరాదని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని, తీర గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు. అక్టోబర్ 27, 28 తేదీల్లో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వరద నీటితో పొంగిపొర్లే వాగులు, కల్వర్టులను దాటవద్దని హెచ్చరించారు. అత్యవసర పోలీసు సహాయం కోసం 112 లేదా 8333813228 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.



డిపాజిట్ వాపస్ ఇవ్వాలని హమాలీల ధర్నా..

దేవరకద్ర అక్టోబర్ 26 ప్రజా విక్షణం

నియోజకవర్గ పరిధిలో కొకుంట్ల మండల కేంద్రంలో సోమవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర హేరాజ్ హమాలీల డబ్బులు డిపాజిట్స్ వాపాస్ ఇవ్వాలని ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు గేట్ బంద్ చేయడం జరిగింది. దాని ముందు హమాలీలు ధర్నా చేపట్టారు. దీనికిగాను దాదాపు 250 మంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ మధ్యవర్తిగా వహించి నవంబర్ 3 తారీఖున అమలు అందరికీ డబ్బులు ఇచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.దీనికి నాయకత్వం వహించిన పుట్టపల్లి ఆంజనేయులు, కురుమన్న, రాము, కుమ్మరి అంజనేయులు, పెంటన్న తో పాటు టియుసిఏ జిల్లా కార్యదర్శి సాంబశివుడు పాల్గొన్నారు.



జిల్లాలోని సముద్ర తీరప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి.



-జిల్లాలో తుఫాను ప్రభావంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగ కూడదు

-మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా చూడాలి

-ప్రతి ఉద్యోగి బాధ్యతతో పని చేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

బాపట్ల : అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

జిల్లాలో తుఫాన్ ప్రభావంతో ఒక్క ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వి సి హాల్ నందు జిల్లాలో రాబోవు తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా తీసుకోవలసిన చర్యలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు, ప్రధాన కార్యదర్శులతో రాష్ట్రంలో తీవ్రమైన తుఫాను రానున్న సందర్భంగా యంత్రాంగం తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో తీర ప్రాంతమైన బీచ్ ల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలను మరియు కృష్ణా నది తీరాన ఉన్న గ్రామాలు, కేనాల్ సమీపంలో ఉన్న ముంపు గ్రామ ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆర్డీఓలను ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి చాపల వేటకు వెళ్లకుండా ముందుగానే వారికి తెలియజేయాలని, ఇప్పటికే సముద్రంలోనికి వెళ్లిన మత్స్యకారులను తిరిగి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,మత్స్యకారుల కు సంబంధించి బోట్స్ ను పరిశీలించి,గజ ఇతగాళ్లను అందుబాటులో పెట్టాలని మత్స్య శాఖ డి డి ని ఆదేశించారు. గ్రామ సచివాలయ పరిధిలో పునరావసకేంద్రం ఏర్పాటు చేయడానికి, స్వయం సహాయక సంఘాల మహిళలు భోజనాలు చేయడానికి తగిన మహిళలను సంబంధిత అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎఫ్ పి షాపు లలో ఉన్న నిత్యావసర వస్తువులు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అన్ని ఎఫ్ పి షోప్ లలో తగిన నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉండాలని డి ఎస్ ఓ ను ఆదేశించారు. త్రాగునీరుకు సంబంధించి వాటర్ బాటిల్స్ వాటర్ పాకెట్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తుఫాను వల్ల విద్యుత్ కు అంతరాయం కలిగిన వెంటనే మరమ్మతులు చేయడానికి విద్యుత్ పోల్స్, వైర్లు తగిన సిబ్బంది అందరిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ ని ఆదేశించారు. జిల్లాలోని చెరువుల నుండి నీటిని తొలగించడానికి జెసిబి లు సిద్ధంగా ఉంచుకోవాలని డ్రైన్ ఈ ఈని ఆదేశించారు. అవసరం మేరకు లారీలు, ట్రాక్టర్లు, జీప్ లు,కార్లు,సిద్ధంగా ఉండేలా చర్యలుతీసుకోవాలని డి టి సి ని ఆదేశించారు. స్కూల్స్ కు సెలవులు ప్రకటించాలని, స్కూల్స్ నందు టీచర్లు అందుబాటులో ఉండాలని డి ఈ ఓ ను ఆదేశించారు. వసతి గృహాలలోని పిల్లలను వారి ఇండ్లకు పంపించని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గర్భవతులను గుర్తించి, అతి తోరలో ప్రసవం అయ్యే మహిళలను సురక్షమైన ఆసుపత్రులకు పంపించాలని, సిహెచ్ సి లు జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని డి యం ఉ హెచ్ ఓ ను ఆదేశించారు. పంట పొలాలలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిణి ఆదేశించారు. పూరి గుడిసెలలో ఉన్న వారిని గుర్తించి వారి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గృహ నిర్మాణ సంస్థ పి డి ని ఆదేశించారు జిల్లాలో 84. కి మీ లలో 7 డ్రైన్స్ ఉన్నాయని తుపాను తగ్గిన తర్వాత నీరు ఎక్కువుగా రావడం జరుగుతుందని అవసరమైన చోట్ల జె సి బి లు పెట్టాలని డ్రైన్ ఈ ఈ ని ఆదేశించారు.ఈ సమావేశం లో ఇంచార్జి డి ఆర్ ఓ.లవన్న, డి ఎఫ్ ఓ.సొజన్య, జడ్పీ సి ఈ ఓ.సి హెచ్ విజయలక్ష్మి, బాపట్ల ఆర్ డి ఓ.ఏ.హరి కుమార్,డి యం ఉ హెచ్ ఓ.డాక్టర్ ఎస్. విజయమ్మ, డి సి హెచ్ ఎస్.డాక్టర్ పద్మావతి, డి ఈ ఓ.శ్రీనివాస్ సింగ్,జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, వీడియో కాన్ఫరెన్స్ కు డిఆర్ఓ, ఆర్డీఓలు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటేసి, గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దాం

-వెలగపాడులో జోరుగా ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం!

-ఎంపీటీసీ అభ్యర్థిగా మాండ్రు నాగమణి భారీ గెలుపే లక్ష్యంగా 'శీలం యువసేన' పిలుపు

-మాజీ రాష్ట్ర నాయకులు శీలం వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ ఆశీస్సులతో ముందుకు ...

టి. నర్సాపురం, అక్టోబర్ 26:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలో టీ. నర్సాపురం మండలం ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. ఇక్కడి రాజకీయాలు, స్థానిక సంస్థల ఎన్నికల పోరు ఎంతో రసవత్తరంగా సాగుతుంటాయి. తాజాగా ఈ మండల పరిధిలోని అత్యంత కీలకమైన వెలగపాడు పంచాయతీలో స్థానిక ఎన్నికల రాజకీయం పీక్ స్టేజ్‌కి చేరుకుంది. గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సాధించిన అభివృద్ధిని కాపాడుకోవడానికి, నిరుపేదలకు సంక్షేమ ఫలాలను అడ్డులేకుండా అందించడానికి ఇక్కడి ఓటర్లు మరియు నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.వెలగపాడు పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ స్థానానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజానేతగా పేరున్న మాండ్రు నాగమణి బరిలో నిలిచారు. ఆమెను అత్యంత భారీ మరియు రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించుకోవడమే ఏకైక లక్ష్యంగా శీలం యువసేన రంగంలోకి దిగింది. ప్రతి గడపకూ తిరుగుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను తమ వైపు తిప్పుకుంటున్నారు.ఈ ఎన్నికల ప్రచారానికి మాజీ రాష్ట్ర స్థాయి టీడీపీ నాయకులు శీలం వెంకటేశ్వరరావు మరియు మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ సంపూర్ణ ఆశీస్సులు, దిశానిర్దేశం అందిస్తున్నారు. వారిద్దరి వెన్నుదలతో స్థానిక శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది. నాయకుల సమర్థవంతమైన నాయకత్వ పటిమ వెలగపాడు పంచాయతీలో పార్టీ విజయాన్ని మరింత సులభతరం చేస్తోందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి వీధిలోనూ, ప్రతి కూడలిలోనూ నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు, కరపత్రాలు వెలగపాడును రాజకీయ శోభతో నింపేశాయి.గ్రామంలో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి ఎన్నో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో సరైన నాయకత్వం గెలవడం అత్యంత ముఖ్యం. ఈ తరుణంలో వెలగపాడు పంచాయతీ ప్రజలు ఏమాత్రం ఆలోచించకుండా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అడుగులు వేయాలని శీలం యువసేన పిలుపునిస్తోంది.ఇంటింటి ప్రచారంలో భాగంగా శీలం యువసేన సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలను ఉద్దేశించి ఉద్వేగభరితంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు చేసిన విజ్ఞప్తి ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది:"గ్రామంలో శాంతిభద్రతలు, నిరంతరం జరిగే సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మన పంచాయతీని మరింత ముందుకు తీసుకెళ్లాలి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ప్రథమ ప్రాధాన్యతగా మనకు కేటాయించిన 'సైకిల్' గుర్తుపైనే మీ అమూల్యమైన ఓటు వేయండి! ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాండ్రు నాగమణి ని అత్యధిక మరియు చారిత్రాత్మక మెజారిటీతో గెలిపించి, మన వెలగపాడు పంచాయతీ అభివృద్ధిని మనమే కాపాడుకుందాం!" అని అన్నారు. అలాగే ప్రస్తుతం వెలగపాడు పంచాయతీలో ఎక్కడ చూసినా 'సైకిల్' గుర్తు గురించిన చర్చా, మాండ్రు నాగమణి గెలుపు గురించిన జోస్యమే వినిపిస్తోంది. యువసేన సభ్యుల ఉత్సాహం, ప్రజల నుంచి వస్తున్న అపూర్వమైన స్పందన చూస్తుంటే ఇక్కడ ఘనవిజయం ఖాయమనే సంకేతాలు వెలువడుతున్నాయి.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
27 మంగళవారం అక్టోబర్ 2026
7
www.prajaveekshanam.in

చింతలపూడి నియోజకవర్గంలో జోరందుకున్న వైకాపా రాజకీయ కదలికలు..
కామవరపుకోట మండల ఎంపీటీసీ అభ్యర్థులకు ఘనంగా బి-ఫార్మ్‌ల పంపిణీ!

-వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, ఇంచార్జ్ కంభం విజయరాజు సూచనల మేరకు కామవరపుకోట మండల వైకాపా అభ్యర్థులకు బి-ఫార్మ్‌లు అందజేత!

-కామవరపుకోట మండలంలో వైకాపా శ్రేణుల్లో నూతనోత్సాహం.

- మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ చేతుల మీదుగా అభ్యర్థులకు బి-ఫార్మ్‌ల అందజేత!



కామవరపుకోట, అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం):

చింతలపూడి నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ) రాజకీయ కదలికలు జోరందుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులను పూర్తిగా సన్నద్ధం చేస్తూ, అధిష్టానం దూకుడు పెంచింది. ఇందులో భాగంగానే సోమవారం కామవరపుకోట మండలంలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులకు అధికారికంగా బి-ఫార్మ్‌లను అందజేసే బృహత్తర కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.అధినేత ఆదేశాల మేరకే ప్రత్యేక కార్యాచరణ: వైకాపా అధినేత, రాష్ట్ర ప్రజానాయకుడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం మేరకు మరియు చింతలపూడి నియోజకవర్గం ఇన్చార్జ్ కంభం విజయరాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో పార్టీకి పట్టున్న నాయకులకు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యతనిస్తూ ఈ బి-ఫార్మ్‌లను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.అలాగే కామవరపుకోట మండల వైకాపా అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ స్వయంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, మండలంలోని వివిధ స్థానాలకు పోటీ చేస్తున్న వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులందరికీ తమ చేతుల మీదుగా బి-ఫార్మ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులను సాదరంగా అభినందించి, ఎన్నికల్లో ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బి-ఫార్మ్‌లను అందుకున్న అభ్యర్థులు మరియు కార్యకర్తలు వైఎస్ జగన్ మరియు కంభం విజయరాజు నామస్మరణతో కామవరపుకోట నియోజకవర్గ ప్రధాన వీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలో వైకాపా శ్రేణుల్లో సరికొత్త జోష్, నూతనోత్సాహం స్పష్టంగా కనిపించింది.భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు: ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో ముఖ్యంగా రాష్ట్ర స్థాయి వైకాపా ప్రముఖులు, జిల్లా నాయకులు మరియు అధికార ప్రతినిధులు, నియోజకవర్గం ముఖ్య నాయకులు, కామవరపుకోట మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు వివిధ గ్రామాలు, వార్డుల వైకాపా అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా జెండాను ప్రతిచోటా రెపరెపలాడించడమే ధ్యేయంగా అంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఈ వేదికగా వక్తలు ఉద్బోధించారు.

మన పండుగ.. మన బాధ్యత..
మన ప్రకృతి.. మన భవిష్యత్తు!





- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- కాలుష్యాన్ని నివారిద్దాం

- హరిత దీపావళికి స్వాగతం పలుకుదాం!



బాలానగర్ : అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా 'హరిత దీపావళి' ప్రచారం బాణాసంచా రహిత పండుగతో కాలుష్యానికి చెక్ పెట్టాలి నవంబర్ 8 వరకు దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు.. పర్యావరణహిత వేడుకలకు ప్రజలు సహకరించాలి ప్రజాహితం యాత్రికుడు పొన్నాల గౌరీశంకర్ పిలుపు

హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణ, ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యంగా దేశవ్యాప్తంగా 'హరిత దీపావళి' ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటూనే ప్రకృతికి హాని కలగకుండా, గాలి నాణ్యత దెబ్బతినకుండా పర్యావరణహిత పద్ధతులను అనుసరించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. బాణాసంచా వినియోగాన్ని తగ్గించడం, కాలుష్యాన్ని నియంత్రించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో బాధ్యతాయుతమైన ఆలోచనను పెంపొందించడం ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశం. కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మద్దతుతో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ సంస్థ భారత విభాగం (డబ్ల్యూడబ్ల్యూఎఫ్--ఇండియా) ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ఏడాది అక్టోబర్ 20 నుంచి నవంబర్ 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 'మిషన్ లైఫ్' కార్యక్రమానికి అనుగుణంగా హరిత దీపావళి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బాణాసంచాతో వాయు కాలుష్యం.. ప్రజారోగ్యానికి ముప్పు దీపావళి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చడం వల్ల వాతావరణంలో పొగ, ధూళి కణాలు, వివిధ రకాల కాలుష్యకారకాలు పెరిగే ప్రమాదం ఉంది. దీనివల్ల గాలి నాణ్యత తగ్గడమే కాకుండా శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంట, గొంతు ఇబ్బందులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు వాయు కాలుష్య ప్రభావానికి ఎక్కువగా గురయ్యే ప్రమాదం ఉంది. బాణాసంచా పేలుళ్లతో శబ్ద కాలుష్యం కూడా పెరుగుతుంది. పెద్ద శబ్దాలు చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ఇబ్బందులు కలిగించ డంతోపాటు పెంపుడు జంతువులు, పక్షులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతేకాకుండా బాణాసంచా తయారీ, వినియోగం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలు పర్యావరణంపై అదనపు భారాన్ని మోపుతాయి. ఈ నేపథ్యంలో పండుగ ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నవారు సూచిస్తున్నారు. ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించడం, వ్యర్థాలను తగ్గించడం, పర్యావరణానికి హాని కలిగించే అలవాట్లను మార్చుకోవడం, స్థిరమైన జీవన విధానాలను అలవర్చుకోవడం 'మిషన్ లైఫ్' ప్రధాన ఉద్దేశాల్లో భాగంగా ఉన్నాయి. ఈ లక్ష్యాలకు అనుగుణంగా హరిత దీపావళి ప్రచారం ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించేందుకు దోహదపడనుంది. పండుగల సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యక్తిగత బాధ్యతగా ప్రకృతిని కాపాడుకోవాలని ఈ ప్రచారం సూచిస్తోంది. ప్రతి కుటుంబం తన వంతుగా కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపడితే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుంది.

మళ్లీ సీఎంగా కేసీఆర్ కావాలని పాదయాత్ర చేపట్టిన కార్యకర్తకు స్వాగతం పలికిన నాయకులు..

దేవరకద్ర అక్టోబర్ 26 ప్రజా విక్షణం

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గూరకొండ గ్రామానికి చెందిన చిన్న నరసింహ అనే యువకుడు గజ్వేల్ వరకు పాదయాత్ర చేపట్టారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు.కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని, కేసీఆర్ పాలనలో మాత్రమే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రంలో కొనసాగుతున్న నియంతపాలన పోవాలని, సీఎంగా కేసీఆర్ మళ్ళీ రావాలని కోరుతూ ఈ పాదయాత్ర ద్వారా తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నానని బీఆర్ఎస్ కార్యకర్త నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుజ్జుల శ్రీనివాస్,చిన్న మొగులయ్య,తదితరులు పాల్గొన్నారు.



మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన జడ్పీటీసీ అభ్యర్థి సబ్బితి చిన్నమ్మ

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 26 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు బలపరిచిన తాడేపల్లిగూడెం జడ్పీటీసీ అభ్యర్థి సబ్బితి చిన్నమ్మ, నీలాద్రిపురం ఎంపీటీసీ అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తున్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి సబ్బితి చిన్నమ్మ మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తమను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, గ్రామస్తులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాలకు ప్రాధాన్యమిస్తూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామని వివరించారు.నవంబరు 3న నిర్వహించనున్న ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



చైర్మన్ ను పరామర్శించిన దొడ్డ బాలాజీ.

కమాన్ పూర్ (ప్రజా వీక్షణం) అక్టోబర్ 26.

కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు కుటుంబానికి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పరామర్శించారు. వైనాల రాజు తండ్రి సాంబయ్య అకాల మరణం చెందడం వల్ల కమాన్ పూర్ మండలానికి సంబంధించిన వైనాల రాజు కుటుంబ సభ్యులను శ్రీధర్ బాబు శీను బాబు ఆదేశాల ప్రకారం ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజన్న, ముత్తారం సింగిల్ విండో అధ్యక్షులు యాదగిరి రావు, ముత్తారం మండలం మైనార్టీ శాఖ అధ్యక్షులు వాజిద్ పాషా, వెన్నెల రాజు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.



AMC చైర్మన్ వైనాల రాజు గారికి ముత్తారం మండల అధ్యక్షులు & కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ప్రజావీక్షణం
దినపత్రిక

ధర్మవరంలో రావు సుబ్రహ్మణ్యం మునిసిపల్ ఎన్నికల ప్రచారం

ధర్మవరం : అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

ధర్మవరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన షేక్ ఆయాజ్ భాషను గెలిపించాలని కోరుతూ సోమవారం నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం సత్య సాయి జిల్లా ఎన్నికల పరిశీలకులు దామర్ల ప్రకాష్ బాబు,నవతరం పార్టీ నాయకులు కోనూరు హరికృష్ణ,కొండ బోయిన పూర్ణచంద్రరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మవరం పట్టణంలో విస్తృతంగా పర్యటించి పట్టణంలోని సమస్యలు పరిష్కరిస్తామని నవతరం పార్టీ ఎన్నికల గుర్తు కొబ్బరికాయ గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటికి,బజారులోని షాపుల వెంట తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.చపాతీ పరోటా హోటల్ వద్ద అభ్యర్థి ఆయాజ్ పరోటా కాలుస్తూ వినూత్నంగా ప్రచారాన్ని నిర్వహించారు.



స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఏలూరు జిల్లాలో ఉత్కంఠ వాతావరణం: జీలుగుమిల్లి, దర్భగూడెం గ్రామాల్లో పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్!



- ఏజెన్సీ ప్రాంతాల్లో ముందస్తు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి
- ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించడమే మా ధ్యేయం: ఎస్పీ కే. ప్రతాప్ శివకిశోర్ స్పష్టీకరణ
- ప్రజల్లో భద్రతాభావం నింపేలా ప్రధాన రహదారులు, కూడళ్లలో బలగాల కవాతు

జీలుగుమిల్లి అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, అత్యంత స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగింది. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, ఐపీఎస్ కఠిన ఆదేశాల మేరకు, ఏజెన్సీ ప్రాంతమైన జీలుగుమిల్లి మండలంలోని జీలుగుమిల్లి మరియు దర్భగూడెం గ్రామాలలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ ఫ్లాగ్ మార్చ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగింది. జీలుగుమిల్లి మండలం భౌగోళికంగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో, గతంలో జరిగిన ఎన్నికల సమయంలో తలెత్తిన చిన్నపాటి ఘటనలు లేదా ఉద్రిక్తతలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఈసారి ముందస్తు వ్యూహానికి పదునుపెట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ కవాతులో స్థానిక పోలీసు అధికారులతో పాటు జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సన్నద్ధతను చాటుకున్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా పోలీసు బలగాలు జీలుగుమిల్లి, దర్భగూడెం గ్రామాల్లోని ప్రధాన రహదారులు, రద్దీగా ఉండే ముఖ్య కూడళ్ల గుండా కవాతు నిర్వహించాయి. గ్రామీణ ప్రజల్లో, ముఖ్యంగా ఓటర్లలో పూర్తి స్థాయి భద్రతాభావాన్ని కల్పించేందుకు ఈ విన్సెంట్లు ఎంతగానో దోహదపడ్డాయి. ఎన్నికల సమయాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ సర్వసన్నద్ధంగా ఉందని, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా పోలీసులు చేతల ద్వారా నిరూపించారు.అలాగే ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా సరే విఘాతం కలిగించేలా ప్రవర్తించినా, చట్టాన్ని చేతిలోకి తీసుకోవడానికి ప్రయత్నించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా పోలీసు శాఖ ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని గట్టిగా హెచ్చరించింది. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికలకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిక జేశారు.అంతేకాకుండా మండల పరిధిలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసే వరకు పోలీసుల నిఘా, పెట్రోలింగ్ మరియు పటిష్టమైన భద్రతా చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజలు ఎలాంటి అపోహలకు, భయాందోళనలకు గురికాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయడంలో, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు.ఈ భారీ భద్రతా కవాతు మరియు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో జీలుగుమిల్లి సిఐ బి. యాదగిరి, జీలుగుమిల్లి ఎస్ఐ వి. క్రాంతి కుమార్, బుట్టాయిగూడెం ఎస్ఐ చెన్నారావుతో పాటు పలువురు సబ్-ఇన్స్పెక్టర్లు, స్పెషల్ పార్టీ బలగాలు మరియు పోలీస్ సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

సేవా దృక్పథం తో మెలగాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...

నిజామాబాద్ అక్టోబర్ 25(ప్రజా వీక్షణం) ప్రతినిధి:

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. శ్రీ ధన్పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కిసాన్ ఫ్యాషన్ మాల్ లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ... సేవా కార్యక్రమాలు చేయడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతమేర సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. పేదలను ఆదుకొని అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువత వారాంతంలో హంగు ఆర్భాటాలకు పోకుండా తోచిన విధంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో పేరు ప్రతిష్టల తో పాటు నలుగురికి సాయం చేశామన్న తృప్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ధన్ పాల్ ప్రణయ్ కుమార్, డాక్టర్ వినయ్ కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉంగరంగ వైభవంగా అలయ్ బలై కార్యక్రమం.



(ప్రజా వీక్షణం), గోదావరిఖని :

శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అలై బలై కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. వివిధ కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పక్షాల కార్మిక సంఘ నాయకులతో పాటు కళాకారుల బృందాలు ఆటపాటలతో ఆహుతులను అలరించారు అలరించారు. ఆలయబలై వ్యవస్థాపక చైర్మన్ సామాజిక ఐక్యవేదిక కన్వీనర్ కృతం వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా వీటి స్వామి మృతి పట్ల సంతాపం తెలియజేసి, నషా ముక్తభారత్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. సామాజిక వెత్తల జ్యోతి ప్రజ్వలన అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో అనేక కులూలాగ ఏర్పడి వృత్తి వృత్తి రీత్యా ఎవరి జీవన విధానంలో వారు పనిచేస్తున్నప్పటికీ మనమంతా ఒక్కటే అనే భావనను కల్పించుటకు అలైబలై వేదిక ఉపయోగపడుతుందని సమాజ హితం కోసం అందరిని ఏకతాటిపై తీసుకురావ డం కోసం 14 సంవత్సరాలుగా అలాగే బలై వేదిక ద్వారా చేస్తున్న కృషి అభినంద నీయమని అన్నారు. దురాక్రమణదారుల మనవారే పగవారు గా మారే పరిస్థితిని పారద్రోలుటకు దసరా సందర్భాన్ని పురస్కరించుకొని మన పూర్వీకులు ఈ అలైబలై ఏర్పాటు చేసి ఉండవచ్చని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.



కార్యక్రమం లో పాల్గొన్న వివిధ కుల సంఘాల 400 వండలమంది ప్రతినిధు లకు సభా వేదికపై కండువాతో సత్కరిం చారు. ఆహ్వాన సమితి అధ్యక్షుడు తన పెళ్లి సారయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాస్కర్,బండారి రాజమల్లు, ఆహ్వాన సమితి సభ్యులు బూడిద మహేందర్, అంశాల వీరేశం లు ఉండగా మాట్లాడిన ప్రముఖులలో కందుల సంధ్యారాణి, వ్యాల హరీష్ రెడ్డి, కార్పొరేటర్లు తోట మమత కుమార స్వామి, మార్కాపురం సూర్య, సిపిఐ నాయకులు తాండ్ర సదానందం, కనకరాజు, సిపిఎం నాయకులు వ పద్మ, రమాదేవి, కుల సంఘాల నాయకులు, శ్రీ రాజయ్య, దుండే మల్లేష్,క్యాతం సురేష్, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, డబ్బేడ కమల్ జనగామ సాగర్, బొందయ్య, మైస రాజేష్ పి ఆర్ టి యు నాయకులు కానుగంటి శ్రీనివాస్, సమ్మయ్య, మూర్తి, భాగ్యలక్ష్మి లు ఉన్నారు.కార్యక్రమం అనంతరం తెలంగాణ వంటకాలైన తలకాయ కూర, పాయ, కాళ్ల కూర, కోడి కూర, బోటి, దాల్చా, గోధుమ రొట్టెలు, బబ్బర గారెలు, పెసరుగారలు, మక్క గారెలు, రాగిసంకటి మొక్కజొన్న ఘటక, తెల్ల జొన్నగటుక, రాగి జావా శనిగ గుడాలు, బబ్బర గుడాలు, కందిపప్పు, పచ్చిపులుసు వచ్చిన వారికి అందజేశారు.



పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయం

హుజురాబాద్ ఏసిపి మాధవి

హుజురాబాద్, అక్టోబర్ 26 (ప్రజా వీక్షణం)

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హుజురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ధైర్యాన్ని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజల్లో పోలీసుల సేవల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ వీరబత్తిని శ్రీనివాస్ జమ్మికుంట టౌన్, రూరల్ లు రామకృష్ణ గౌడ్, పులి వెంకట్ గౌడ్, ఎస్ఐలు రవి, శేఖర్ రెడ్డి, తిరుపతి, స్వాతి సర్పంచ్ కట్కూరు మల్లారెడ్డి కౌన్సిలర్లు భాస్కర్, రమేష్, సునీత లతో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా అనిత హై స్కూల్ 1998..99 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

(ప్రజా వీక్షణం) గోదావరిఖని

. అనిత హై స్కూల్ 1998.. 99 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఎన్టిపిసి లోని శ్రీమయి గ్రాండ్స్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత అప్పటి టెన్త్ క్లాస్ విద్యార్థి కాశీపెళ్లి సతీష్ వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు సురేష్, సుధాకర్, విజయలక్ష్మి, రాములు, శంకర్, సురేందర్,సత్యనారాయణ, రామయ్య, రవి విచ్చేయగా విద్యార్థులు వారికి ఘనంగా స్వాతం పలికి వారి చేతుల మీదుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మొదటగా స్వర్గస్తులైన కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు, అప్పటి టెన్త్ క్లాస్ విద్యార్థులు వి అంజయ్య, గోపుగొని శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, మోయిన్ కు నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అండగా ఉంటామని తెలిపి కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన 1998 .. 99 బ్యాచ్ విద్యార్థులను అభినందిస్తూ కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించగలరని ప్రయోజకులైన విద్యార్థులను చూస్తుంటే ఆనందంగా ఉందని విద్యార్థులు ప్రయోజకులు అయినప్పుడే గురువులకు సంతోషమని చిన్నతనంలో విద్యార్థులు చేసిన సంఘటనలు గుర్తు చేస్తూ అప్పటి విద్యార్థులకు ఇప్పుడు మరింత బాధ్యతలు పెరిగాయని సమాజంలో అందరితో అనురాగంగా ఉంటూ తమ కుటుంబాలను మంచిగా చూసుకోవాలని సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని తాము నేర్పిన క్రమశిక్షణ ఇప్పటికీ విద్యార్థుల్లో ఉన్నందుకు సంతోషపడుతూ జ్ఞానం చాలా గొప్పదని విద్యార్థులందరూ జ్ఞానవంతులైనందుకు సంతోషంగా ఉందని ఈ కార్యక్రమం మర్చిపోలేని సంతోషాన్నిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థులు కంపెళ్ళి సతీష్, వేల్పుల రామ్మూర్తి, పెంట రవి, రమణారెడ్డి, రాజేందర్ ,అశోక్, శ్రీపతి శ్రీనివాస్,మధుకర్ రావు, బెజాడి సంపత్, సునీల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, పవన్, రమేష్, రూపేష్, రాజ్ కుమార్,శ్యామ్ , అనిల్, శ్రీనివాస్ సుజాత, విజయ, సునీత,సుమలత, స్నేహ , నాగలత మాట్లాడుతూ గురువుల సమక్షంలో స్నేహితులందరూ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో ముందుకు వెళ్తున్నందుకు సంతోషంగా ఉందని గురువులు నేర్పిన విద్యార్థులు గాని క్రమశిక్షణగాని మా అందరికీ ఆదర్శం అని చిన్న వయసులోనే మిత్రులను కోల్పోవడం బాధాకరమైన ప్రేమతో విద్యార్థులను ప్రయోజకులు చేసిన ప్రిన్సిపాల్ మాధవరావు సార్ మన మధ్య లేకపోవడం బాధాకరమని విద్యార్థులందరూ కలిసి ఫౌండేషన్ ను స్థాపించి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒకరికి ఒకరు అండగా ఉండాలని తెలుపుతూ చిన్ననాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ విద్యార్థులు అందరూ కలిసి సంతోషంగా గేమ్స్ ఆడి క్విజ్ కాంపిటేషన్ పెట్టి సరదాగా గడిపి గురువులతో కలిసి భోజనాలు చేసి గురువులను ఆప్యాయత తో సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేసి వారి చేతుల మీదుగా విద్యార్థులందరికీ జ్ఞాపికలను అందజేశారు ఈ కార్యక్రమంలో 75మంది విద్యార్థులు పాల్గొన్నారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

27 మంగళవారం అక్టోబర్ 2026

3

www.prajaveekshanam.in

కరీంనగర్‌లో జూనియర్ బాలికల అండర్-19 హ్యాండ్‌బాల్ సెలెక్షన్ ట్రయల్స్ విజయవంతం:

రామడుగుబీ:(ప్రజా వీక్షణం)

ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం జూనియర్ బాలికల అండర్-19 హ్యాండ్‌బాల్ సెలెక్షన్ ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించారు.ఈ సెలెక్షన్ ట్రయల్స్‌లో సుమారు 50 నుంచి 60 మంది క్రీడాకారిణులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారిణుల ఆటతీరు నైపుణ్యం ప్రతిభను పరిశీలించిన అనంతరం రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ప్రతిభావంతులైన క్రీడాకారిణులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ ప్లేయర్ మాస్టర్ అథ్లెటిక్స్ జనరల్ సెక్రటరీ నీలం లక్ష్మణ్ కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బసరవేణి లక్ష్మణ్ పాల్గొన్నారు.సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహణలో కోచ్‌లు వెంకటేష్ ప్రభాకర్ కీలక పాత్ర పోషించారు.ఖమ్మంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులు సెలెక్షన్ ట్రయల్స్‌లో ఎంపికైన క్రీడాకారిణులు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2,వ తేది వరకు ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు.ఈ పోటీల్లో క్రీడాకారిణులు తమ ప్రతిభను చాటుకుని జిల్లా జట్టుకు మంచి పేరు తీసుకురావాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడ అభివృద్ధికి ముఖ్యంగా బాలికలను క్రీడల్లో ప్రోత్సహించడానికి ఇటువంటి సెలెక్షన్ ట్రయల్స్ ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారిణులకు సరైన శిక్షణ ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించగలరని వారు పేర్కొన్నారు.క్రీడాకారిణుల ప్రతిభకు ప్రోత్సాహం -హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధే మా లక్ష్యం! ఈ కార్యక్రమంలో (పీఈటి)లు అమరేందర్ శివాజీ సాయి విజయ్ సంపూర్ణ విజయ్ సీనియర్ క్రీడాకారులు రమేష్ జయంత్ పాల్గొనడం జరిగిందని అధ్యక్ష/కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వరరావు బసరవేణి లక్ష్మణ్ తెలిపారు.



ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి.



ఓటరు దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

మెదక్ జిల్లా(ప్రజా వీక్షణం) ప్రతినిధి.

ఎస్ఐఆర్--2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఓటరు దరఖాస్తుల పరిష్కారం, సంబంధిత రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని నోటీసులపై ప్రక్రియను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తగిన ఆధారాలతో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో తిరస్కరణ కేసులకు సంబంధించి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ తప్పనిసరిగా స్పీకింగ్ ఆర్డర్ జారీ చేయాలని



ఆదేశించారు.ఫారం--6, ఫారం--7, ఫారం--8 దరఖాస్తులను నవంబర్ 5లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. బూత్‌స్థాయి అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు తమ కార్యాలయాల్లో ఎస్ఐఆర్--2026కు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించి భద్రపరచాలని ఆదేశించారు.శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఫారం--18 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన నివేదికను పత్రికలు, ప్రసార మాధ్యమాలకు



అందించాలని సూచించారు. సహాయ ఎన్నికల నమోదు అధికారులు, నియమిత అధికారుల కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై ఆ నివేదికను ప్రదర్శించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో నీటిని, విద్యుత్ ను ఆదా చేయాలి

ఎల్ నినో సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కలెక్టర్ కీలక సూచనలు

--జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా(ప్రజా వీక్షణం) ప్రతినిధి.

కలెక్టరేట్లో నీటిని, విద్యుత్ ను ఉద్యోగులందరూ ఆదా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని ఈసమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఎల్ నీ నో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో త్రాగునీటికి, విద్యుత్ కి చాలా సమస్య వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు, సిబ్బంది జిల్లా కార్యాలయాల్లో ఫ్యాన్లు, లైట్లు నిరంతరం వెలగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్నంత మేరకే నీటిని వినియోగించాలని , నీటి సంరక్షణ చేసి,విద్యుత్ ను పొదుపు చేసినప్పుడే భవిష్యత్ తరాలకు అందించవచ్చు అని తెలిపారు. మీ ప్రమాణం యాప్ లో తప్పక హాజరు నమోదు చేసుకోవాలి కార్యాలయ ఉద్యోగుల కోసం తెచ్చిన నూతన యాప్ లో తప్పనిసరిగా కార్యాలయ ఉద్యోగులు హాజర నమోదు చేసుకోవాలని, హాజరు నమోదును కార్యాలయ జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. వచ్చే శనివారం లోపు నీప్రమాణం యాప్ లో తప్పనిసరిగా నమోదు కావాలని అధికారుల ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా(ప్రజా వీక్షణం) ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యల ను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారా నికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచిం



చారు.ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించు కుని నిబంధనల మేరకు పరిష్కరించా లని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకు ండా, బాధితులకు సత్వర న్యా యం జరిగేలా అధికారులు బాధ్యత తో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమానికి మొత్తం 69 ఫిర్యా దులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో భూ భారతి 26,ఇం దిరమ్మ ఇండ్లు 07,పెన్షన్ 01,ఇతర 35 మొత్తం 69 అందాయన్నారు.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కులం పేరుతో దూషించిన వారి రిమాండ్.

కమాన్ పూర్(ప్రజా వీక్షణం) అక్టోబర్ 26.

కమాన్ పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన అగ్గిమల్ల అనిల్ పై దాడి చేసి కులం పేరుతో దూషించిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి మడత రమేష్ తెలిపారు. ఈనెల 20న నాగారం గ్రామానికి చెందిన మాడిశెట్టి ఆదిత్య రొంపి కుంట గ్రామానికి చెందిన చిందం సాయి ప్రదీప్ , పాత కక్షలు నేపథ్యంలో అగ్గిమల్ల అనిల్ పై దాడి చేసి కులం పేరుతో దూషించారు. దీంతో అగ్గిమల్ల అనిల్ తండ్రి అగ్గిమల్ల రాజు ఫిర్యాదు మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు మేరకు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపించారు. అనంతరం విచారణ మేరకు ఇరువురిని సోమవారం గోదావరిఖని ఏసీపి కార్యాలయంలో అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ పేర్కొన్నారు.



అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి.



నవంబర్ 6వ తేదీలోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

సింగరేణి, జెన్కోతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు7 నమోదు చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26:

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితాను 01-11-2026 అర్హత తేదీగా నిర్ణయించి నూతనంగా రూపొందిస్తున్న నేపథ్యంలో, జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ కోరారు.ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి, జన్కో సంస్థలతో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది



ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా లెటర్ వ్రాసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 01-11-2023 నాటికి కనీసం మూడు సంవత్సరాల ముందే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తి చేసిన వారు పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు.అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా 06.11.2026 (శుక్రవారం) లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో https://ceotelangana.nic.అఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు ఫారం-18తో పాటు డిగ్రీ సర్టిఫికెట్ స్వీయ ధ్రువీకరణ ప్రతిని, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో సంబంధిత సహాయ ఓటరు నమోదు అధికారి లేదా నియమిత అధికారులకు సమర్పించాలని తెలిపారు.జిల్లాలోని సింగరేణి, జెన్కో సంస్థలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యుల్లో అర్హులైన పట్టభద్రులను కూడా ఓటర్లుగా నమోదు చేయించాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు భాగస్వాములు కావడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితా ముసాయిదా, తదుపరి ప్రక్రియ అనంతరం తుది ఓటర్ల జాబితాను 30.12.2026న ప్రచురించనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు దరఖాస్తు చేసుకుని ఓటరు జాబితాలో తమ పేరు నమోదు అయ్యేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

GENERAL NEWS
27 మంగళవారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

వాల్మీకి మహర్షికి ఘనంగా నివాళు లర్పించిన సీపీ గౌష్ ఆలం, ఐపీఎస్

కరీంనగర్ అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ---మానవాళికి సత్యం, ధర్మం, నైతిక విలువలను బోధించిన వాల్మీకి మహర్షి చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



ఆరెపల్లిలో నాసిరకం సీసీ రోడ్డు పనులు.. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)



కరీంనగర్ నగరంలోని ఆరెపల్లి 1వ డివిజన్‌లో అమృత్ నిధుల ద్వారా మంచినీటి పైపులైన్ ఏర్పాటు కోసం తవ్విన సీసీ రహదారిని తిరిగి నిర్మించడంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాసిరకంగా పనులు చేయడంతో రహదారి దెబ్బతిని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాణ్యత లేని పనులు చేయిస్తున్నా రనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఇలాంటి పనుల వల్ల ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని పేర్కొంటూ, సంబంధిత అధికారులు విచారణ జరిపి కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలి

ఎల్‌నినో నేపథ్యంలో ఉద్యోగులకు బీటీపీఎస్ చీఫ్

ఇంజనీర్ బి. బిచ్చన్న సూచన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ప్రజా వీక్షణం)అక్టోబర్ : 26



ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే నేపథ్యంలో నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న ఉద్యోగులకు సూచించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు విద్యుత్తును అవసరమైనప్పుడు మాత్ర మే వినియోగిస్తూ పొదుపు చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు.మణుగూరులోని బీటీపీఎస్ లో సోమవారం మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం జరిగిన సమావేశంలో బి. బిచ్చన్న మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సూచనలు చేస్తోందని తెలిపారు. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యుత్ ఉద్యోగులపై మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.కర్మాగారంలో నీటి వృథాను నివారించేందుకు పైప్‌లైన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, ఎక్కడైనా లీకేజీలు గుర్తిస్తే తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అవసరమైన సమయాల్లో మాత్రమే లైట్లను వినియోగిస్తూ విద్యుత్ పొదుపునకు కృషి చేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అవసరాలు పెరిగిన నేపథ్యంలో బీటీపీఎస్ నుంచి అధిక విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండటం హర్షణీయమని బిచ్చన్న పేర్కొన్నారు. సంస్థ పనితీరుపై జెన్‌కో ఉన్నతాధికారులు సైతం సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.

కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

నిజామాబాద్, అక్టోబర్ 26 :

ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. సమాజంలో సత్ప్రవర్తన, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు వాల్మీకి బోధనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్, బీసీ సంఘాల నాయకులు బుస్స ఆంజనేయులు, రాజేశ్వర్, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది



జమ్మికుంట పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్యం !

హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజల పాలిట శాపం ?

జమ్మికుంట,(ప్రజా వీక్షణం) అక్టోబర్ 26...



ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్ర మరియు అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ లకు జమ్మికుంట పురపాలక సంఘం లోని అరో వార్డు హౌసింగ్ బోర్డ్ నిర్మించిన యోగ పార్క్ తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తేవాలని వినతి పత్రం అందించిన న్యాయ వాది మరియు ఏఐఎఫ్బి నియోజకవర్గ యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ.. .వివరాల్లోకి వెళితే స్థానిక జమ్మికుంట పురపాలక సంఘం ఆరో వార్డులోని పురపాలక సంఘానికి సంబంధించిన ఓపెన్ స్పేస్ నెం.5 లోని సుమారు 10 గుంటల ప్రభుత్వ స్థలంలో 2025 సంవత్సరం ప్రత్యేక పాలనాధికారి కాలంలో పురపాలక సంఘ ఎల్.ఆర్.ఎస్ మరియు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక గ్రాంట్ ద్వారా సుమారు 25 నుండి 30 లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన యోగ పార్క్ పూర్తయి సంవత్సరం అవుతున్నప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ప్రజా పాలన వారోత్సవాలలో చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ జి.మల్లికార్జున్, స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత- నరేష్ లకు ఉమ్మడిగా వినతి పత్రం అందించి యోగ పార్కును అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేసిన అధికారుల నిర్లక్ష్యంతో లక్షల రూపాయలతో నిర్మించిన యోగ పార్క్ ప్రారంభానికి ముందే నిర్వహణ లోపంతో శిధిలావస్థకు చేరుతుంది. సుమారు 5 ఎల్ఇడి లైట్లు ఇప్పటికే ధ్వంసం కాగా, అనేక మొక్కలు ఎండిపోతున్నాయి. పార్కులో రాత్రి లైటింగ్ లేకపోవడం మరియు 6 ఫీట్ల ప్రహరీ గోడ వల్ల పార్కులో గుర్తుతెలియని యువకులు మద్యపాన,ధూమపానం చేస్తూ చుట్టుపక్కల నివాసంలో ఇబ్బందికి గురి చేస్తున్నారు. ఇకనైనా పురపాలక సంఘం కౌన్సిల్ మరియు అధికారులు చొరవ తీసుకొని పార్కును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి పిల్లల మానసిక ఉల్లాసానికి దోహదపడే విధంగా పార్కు నిర్వహించాలని ప్రజలు ఆశిస్తున్నారు...

గుండ్ల చెరువు కాలువకు ఆక్రమణల అడ్డంకి!

- అలైన్‌మెంట్ మార్చి శాశ్వత నిర్మాణాలు
- చెరువుకు చేరని ఎస్సారెస్పీ నీరు
- కాలువ ఆక్రమణలు తొలగించి, మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు

హుజూరాబాద్, అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

హుజూరాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువుకు నీరందించే ఎస్సారెస్పీ ఉపకాలువ ఆక్రమణలకు గురికావడంతో చెరువుకు నీరు చేరడం లేదని గుండ్ల చెరువు రక్షణ సమితి నాయకులు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు కింద వందల ఎకరాల ఆయకట్టు ఉండగా, చేపల పెంపకంపై ఆధారపడి 250 ముదిరాజ్ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. ఎస్సారెస్పీ నుంచి వచ్చే 16ఏ ఉపకాలువను పలుచోట్ల ఆక్రమించడంతో పాటు అలైన్‌మెంట్ మార్చి ఇదే కాలువపై శాశ్వత నిర్మాణాలు చేపట్టారని, దీంతో సాగునీరు చెరువుకు చేరకుండా చిలుకవాగులోకి వెళుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పట్టణంలోని పలు వార్డుల మురుగునీరు ఈ కాలువలో చేరడంతో నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లి సమీప నివాసితులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ నక్షా ఆధారంగా సర్వే చేసి ఆక్రమణలు తొలగించి నాలాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. మురుగునీరు ఇదే కాలువలో చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ నిర్మించి, ఎస్సారెస్పీ వచ్చే సాగునీటిని గుండ్ల చెరువుకు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండె చెరువు రక్షణసమితి నాయకులు సాయికృష్ణ, అభినయ్, పసుల స్వామి, రైతులు క్యాస రమేష్, కొలిపాక చిన్న, దేవుని సమ్మయ్య, రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



పోడు గ్రామాలను అభివృద్ధి చేయాలి - సీపీఎం పార్టీ డిమాండ్

ఆసిఫాబాద్ సీపీఎం కార్యాలయంలో కొమురం భీం 86వ వర్ధంతి ఘన నివాళులు

ఆసిఫాబాద్, అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

ఆసిఫాబాద్ సీపీఎం పార్టీ కార్యాలయంలో జల్, జంగల్, జమీన్ కోసం పోరాటం చేసిన పోరాట యోధుడు కొమురం భీం 86వ వర్ధంతి సందర్భంగా సీపీఎం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ, జిల్లాలోని 12 పోడు గ్రామాలను నేటికీ అభివృద్ధి చేయలేక అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. వర్ధంతుల పేరుతో కేవలం పూలమాలలు వేసి నివాళులు అర్పించడం తప్ప తర్వాత ఆదివాసీలను పూర్తిగా మర్చిపోతున్నారని విమర్శించారు.12 పోడు గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే కొమురం భీంకు నిజమైన ఘన నివాళి అందుతుందన్నారు. జిల్లాలో నేటికీ అనేక గిరిజన గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు, జిల్లా అధికారులు విఫలమవుతున్నారన్నారు.గిరిజన గూడేల్లో అత్యవసర పరిస్థితుల్లో కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. జోడేఘాట్ తో పాటు 12 పోడు గ్రామాలకు వెళ్లాలంటే కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదని, తాగునీరు, వైద్యం కోసం కిలోమీటర్ల దూరం రావాల్సి వస్తోందని, అభివృద్ధి అంతా మాటలకే పరిమితమవుతోందని విమర్శించారు.వర్ధంతి అంటే కేవలం ఒకరోజు పండుగలా కాకుండా, ఆదివాసీలను, ఆదివాసీ గ్రామాలను ప్రభుత్వాలు అభివృద్ధి చేసినప్పుడే, గిరిజన బతుకులు మారినప్పుడే జల్, జంగల్, జమీన్ కోసం, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీంకు ఘనమైన నివాళి అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, గెడం తికానంద్, సీపీఎం నాయకులు వడ్డూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ప్రజావాణికి 18 దరఖాస్తులు

కరీంనగర్ అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన 'ప్రజావాణి' కి ప్రజల నుండి 18 దరఖాస్తులు రావడం జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఇందులో టౌన్ ప్లానింగ్ 6, ఇందిరమ్మ 7, ఇంజనీరింగ్ 2, రెవెన్యూ 3 చొప్పున ధరఖాస్తులు రావడం జరిగింది. అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ సమస్యలు, టాక్స్ రివిజన్, మోటేషన్ తో పాటు నగర అభివృద్ధి పనుల సమస్యలు, ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూం దరఖాస్తులు ఇతర విభాగం కు సంబంధించి తదితర సమస్యల పరిష్కారం పై ఆర్జీలు రావడం జరిగింది. ఇప్పటి వరకు ప్రజావాణికి వచ్చిన మొత్తం దరఖాస్తును క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సెక్షన్ల వారిగా అధికారులకు ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, ఈఈ లచ్చిరెడ్డి, డీసీపి బషిరొద్దిన్, ఏసీపి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.



సీఎం ఇంటి ముట్టడికి యత్నం.. తెలంగాణ ఉద్యమకారుల అరెస్ట్

కరీంనగర్ అక్టోబర్ 26(ప్రజా వీక్షణం)

సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమకారులను ఆపలేరని, తమ హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. నగర అధ్యక్షుడు గొడిశల రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ సాధించిన తమకు ఉద్యమం కొత్త కాదని, హక్కుల సాధన కోసం పోరాడుతామని తెలిపారు. అరెస్టయిన వారిలో బొల్లం లింగమూర్తి, గొడిశల రమేశ్, పొన్నం శ్రీధర్ గౌడ్, మంద వెంకన్నతో పాటు పలువురు ఉద్యమకారులు, మహిళా నాయకులు ఉన్నారు.




మోతీనగర్‌లో వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్

కూకట్‌పల్లి , (ప్రజా వీక్షణం) :

కూకట్‌పల్లి నియోజకవర్గం మోతీనగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామివారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలు జరిగాయి.దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నరేందరరెడ్డి రాఘవేంద్రరావు ఆయనకు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.శబరిమల మేల్‌శాంతి మాలిగ పురోత్తమ దేవాలయానికి చెందిన బ్రహ్మశ్రీ పి.జి. మురళి నంబూద్రి దివ్య సమక్షంలో అయ్యప్ప స్వామివారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, బడే విశ్వేశ్వరరావు, చిట్టిబాబు, రామకృష్ణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

27 మంగళవారం అక్టోబర్ 2026

II

www.prajaveekshanam.in



సిరీస్ ఆశలు నిలవాలంటే కివీస్ గెలవాల్సిందే..

హ్యాట్రిక్ విజయంపై భారత్ కన్ను!

న్యూజిలాండ్‌తో మూడో టీ20కి రంగం సిద్ధమైంది. వరుసగా రెండు విజయాలతో జోరుమీదున్న టీమిండియా మరో గెలుపుతో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు సొంతగడ్డపై ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లో ఓడిన న్యూజిలాండ్‌కు ఇది చావోరేవో పోరు. ఈ మ్యాచ్‌లోనూ ఓడితే సిరీస్ చేజారిపోతుంది. కీలకమైన ఈ పోరుకు ముందు కివీస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు ప్రధాన పేసర్లు మాట్ హెన్రీ, లాకీ ఫెర్గూసన్ మూడో టీ20కి దూరమయ్యారు. దీంతో ఒత్తిడిలో ఉన్న ఆతిథ్య జట్టుకు సవాలు మరింత పెరిగింది.క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన రెండో టీ20లో మాట్ హెన్రీ కేవలం రెండు ఓవర్లే బౌలింగ్ చేశాడు. అందులో ఒకటి మెయిడిన్. కాలి కండరాల సమస్యతో ఇబ్బందిపడిన అతడిని మిగిలిన సిరీస్ నుంచి తప్పించారు. ఇతర ఫార్మాట్లకు సిద్ధమయ్యేందుకు అతడి పనిభారాన్ని తగ్గించాలని జట్టు నిర్ణయించింది. లాకీ ఫెర్గూసన్ కూడా రెండో మ్యాచ్‌లో పూర్తి కోటా ఓవర్లు వేయకుండానే మైదానం వీడాడు. ముందు జాగ్రత్త చర్యగా అతడికి మూడో మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వనున్నారు.ఈ ఇద్దరు లేకపోవడంతో ఆడమ్ మిల్నే, బ్లెయిర్ టిక్నర్‌లపై కివీస్ ఆధారపడాల్సి ఉంటుంది. కైల్ జేమీసన్ కూడా వెల్లింగ్టన్ మ్యాచ్ ఆడిన తర్వాత టెస్టు సిరీస్‌కు సన్నద్ధమయ్యేందుకు ఫోర్డ్ ట్రోఫీలో పాల్గొననున్నాడు.గెలుపు జోరులో భారత్.. భువీపై ప్రత్యేక దృష్టి మరోవైపు టీమిండియా ఇప్పటివరకు అన్ని విభాగాల్లోనూ మెరుగైన ప్రదర్శన చేసింది. తొలి మ్యాచ్‌కు ముందు ఒక్కసారి మాత్రమే ప్రాక్టీస్ చేసినప్పటికీ, బ్యాటింగ్‌లో సత్తా చాటింది. తొలి టీ20లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన భారత్.. రెండో మ్యాచ్‌లో 181 పరుగుల లక్ష్యాన్నీ అందుకుంది. అయితే న్యూజిలాండ్ ఫీల్డింగ్, బౌలింగ్‌లో చేసిన తప్పిదాలు కూడా భారత్ విజయాలకు కారణమయ్యాయి.భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ మాత్రం తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఎనిమిది ఓవర్లు వేసి 99 పరుగులు ఇచ్చిన అతడు ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. వెల్లింగ్టన్‌లోనైనా పుంజుకుంటాడని భారత జట్టు ఆశిస్తోంది.గాలులు.. చిన్న బౌండరీలు కీలకం!వెల్లింగ్టన్‌లోని హెచ్‌ఎన్‌ఆర్‌వై స్టేడియం పరిస్థితులు భారత్‌కు కొత్త సవాలు విసరనున్నాయి. 'కేక్ టిన్'గా పేరున్న ఈ మైదానంలో సాధారణంగా బలమైన గాలులు వీస్తుంటాయి. ఇక్కడి పిచ్ కూడా డ్రాప్-ఇన్ పిచ్. మైదానానికి ఇరువైపులా స్క్వేర్ బౌండరీలు సుమారు 60 మీటర్లే ఉండటంతో బ్యాటర్లు భారీ షాట్లతో విరుచుకుపడే అవకాశం ఉంది. ఈ పరిస్థితులకు తగ్గట్టుగా భారత బౌలర్లు తమ వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంటుంది.ఇక గాయం నుంచి పూర్తిగా కోలుకోని ఇషాన్ కిషన్ మూడో మ్యాచ్‌కూ అందుబాటులో ఉండడం లేదు. కుడి తొడ కండరానికి స్వల్ప గాయం కావడంతో అతడు ఇంకా కోలుకుంటున్నాడు. దీంతో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మరోసారి మూడో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశం దక్కనుంది. గత మ్యాచ్‌లో ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి. గణాంకాల్లోనూ భారత్‌దే పైచేయి న్యూజిలాండ్‌తో టీ20ల్లో భారత్ రికార్డు మెరుగ్గా ఉంది. ఇరు జట్ల మధ్య జరిగిన 33 టీ20ల్లో భారత్ 21 గెలవగా, న్యూజిలాండ్ 11 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. న్యూజిలాండ్ గడ్డపై ఆడిన 14 టీ20ల్లోనూ భారత్ తొమ్మిది విజయాలు సాధించింది.భారత బ్యాటర్ తిలక్ వర్మ ఛేజింగ్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. టీ20ల్లో లక్ష్య ఛేదన సమయంలో అతడి సగటు 51.6 కాగా, తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు 39.7గా ఉంది. తిలక్ నాటౌట్‌గా నిలిచిన 12 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనూ భారత్ గెలిచింది.

ఒక్క పరుగు తేడాతో డబుల్ సెంచరీ మిస్..

న్యూజిలాండ్-ఎ పై పడిక్కల్ దండయాత్ర



-248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్సర్లతో 199 పరుగులు

-అంపైర్ వివాదాస్పద నిర్ణయంతో డబుల్ సెంచరీ మిస్

-సాయి సుదర్శన్, యష్ రాథోడ్‌లతో భాగస్వామ్యాలు

-తొలి ఇన్నింగ్స్ వెనుకబాటు నుంచి ఇండియా-ఎ ఊహించని కంబ్యాక్

న్యూజిలాండ్-ఎ జట్టుతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత్-ఎ జట్టు అద్భుత పునరాగమనం (కంబ్యాక్) సాధించింది. భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (199) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో మ్యాచ్‌పై ఇండియా-ఎ పూర్తి ఆధిపత్యం సాధించింది. బెర్ట్ సట్‌క్లిఫ్ ఓవల్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్ మూడో రోజు పోరులో పడిక్కల్ సుడిగాలి సెంచరీతో జట్టును సురక్షిత తీరానికి చేర్చాడు.పడిక్కల్ 248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 80.24 స్ట్రైక్ రేట్‌తో 199 పరుగులు సాధించాడు. అయితే టీ విరామానికి 10 నిమిషాల ముందు జాక్ గిబ్సన్ బౌలింగ్‌లో అంపైర్ ఇచ్చిన క్యాచ్ ఔట్ నిర్ణయంతో పడిక్కల్ తీవ్ర అసంతృప్తికి లోనయ్యాడు. బంతి బ్యాట్‌కు అసలు తగలలేదని సైగలు చేస్తూ, మైదానంలోనే అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ నిరాశగా వెనుతిరిగాడు. కేవలం ఒక్క పరుగు తేడాతో ద్విశతకం (డబుల్ సెంచరీ) చేజార్చుకున్నప్పటికీ, అతడు ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది.ఘోర పతనం నుంచి అద్భుత కంబ్యాక్!ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా-ఎ కేవలం 113 పరుగులకే కుప్పకూలగా, న్యూజిలాండ్ 'ఎ' 317 పరుగులు చేసి 204 పరుగుల భారీ ఆధిపత్యాన్ని సాధించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలోనూ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌లు 9 పరుగులకే పెవిలియన్ చేరడంతో భారత్ తీవ్ర కష్టాల్లో పడింది.ఈ దశలో క్రీజులోకి వచ్చిన పడిక్కల్, సాయి సుదర్శన్ (91)తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 215 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ తర్వాత యష్ రాథోడ్‌తో కలిసి మరో 142 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని జోడించాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-ఎ 6 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసి, 174 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.రేసులో పడిక్కల్.. టెస్టు బెర్త్ కోసం గట్టి పోటీ!టెస్ట్ క్రికెట్‌లో పడిక్కల్ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. శ్రీలంక పర్యటనలో స్పిన్నర్లపై ధాటిగా ఆడిన అతడు, ఇప్పుడు న్యూజిలాండ్ వేగవంతమైన పిచ్‌లపై కూడా సత్తా చాటాడు. రాబోయే సీనియర్ టెస్ట్ జట్టులో మూడో స్థానం కోసం పోటీపడుతున్న సాయి సుదర్శన్, పడిక్కల్‌లు ఇద్దరూ ఈ మ్యాచ్‌లో రాణించడం విశేషం. నాలుగు రోజుల ఈ మ్యాచ్ ఆఖరి రోజున భారత్ విజయం సాధించే దిశగా అడుగులు వేస్తోంది.

కాళ్లకు షూ లేకుండా చీరలో రన్నింగ్ ..

ఆ కవిత కల నెరవేరలేదు



జార్ఖండ్‌లోని రామ్‌ఘర్ జిల్లాకు చెందిన కవితా కుమారి. తన కాళ్లకు షూ లేకుండానే, చీరలోనే ఇటీవల హోంగార్డు రిక్రూట్‌మెంట్ పరీక్షలో భాగంగా నిర్వహించిన రన్నింగ్ పోటీలో పాల్గొన్న విషయం తెలిసిందే. 1600 మీటర్ల రేస్‌ను ఆమె 8 నిమిషాల 57 సెకన్లలో పూర్తి చేసింది. 10 నిమిషాల డెడ్‌లైన్ కన్నా ముందే తన లక్ష్యాన్ని అందుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే ఆ కవితా కుమారి కల చెదిరింది. తన ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం ఆమె పోటీ పరీక్షల్లో పాల్గొన్నా.. హై జంప్‌ను ఆమె క్లియర్ చేయలేకపోయింది. మూడు ప్రయత్నాల్లోనూ ఆమె విఫలం కావడం వల్ల ఆమె ఉద్యోగ ఆశలు ఆడియాలసయ్యాయి.రిక్రూట్‌మెంట్ పరీక్షలో కవిత నెంబర్ 238. 1600 మీటర్ల రేస్‌ను ఆమె డెడ్‌లైన్ లోపే విజయవంతంగా ఫినిష్ చేసింది. కానీ ఆమెకు హై జంప్‌లో క్లియర్ చేసేందుకు మూడు ఛాన్సులు ఇచ్చారు. దురదృష్టవశాత్తు ఆ ఎత్తును ఆమె క్రాస్ చేయలేకపోయింది. ఈ పరీక్షలో 930 మంది మహిళా అభ్యర్థులు పోటీపడ్డారు. సిడో ఖాను జిల్లా గ్రౌండ్‌లో అంకిత్ రన్నింగ్ అకాడమీ నిర్వహించిన ట్రయల్ రన్‌లో కవిత తన పరుగుతో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆర్థిక స్థోమత లేక ఆమె షూ కూడా కొనలేకపోయింది. కానీ వట్టి కాళ్లతో, చీరలో ఆమె పరుగు చేసిన వీడియోలు, ఫోటోలు వైరల్ అయ్యాయి.కవిత జీవితం ఓ విషాద గాధలా మారింది. కొన్నేళ్ల క్రితం భర్తను కోల్పోయింది. ఇద్దరు పిల్లలను పోషించే బాధ్యత ఆమెదే. అయితే ఉద్యోగం సంపాదించి.. ఆర్థికంగా ఎదిగి.. కుటుంబాన్ని ఆదుకోవాలన్న పట్టుదల ఆమెలో ఉండేది. ఆమె పరుగు పందెం చూశాక చాలా మంది కవితకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. 1600 మీటర్ల పరుగు పందాన్ని క్లియర్ చేయడం వల్ల ఆమె ఆశలు ఆకాశాన్నంటాయి. కానీ హై జంప్‌లో విఫలం కావడంతో ఆమె సెలెక్షన్‌కు దూరమైంది. ఉద్యోగం సాధించాలన్న కల నెరవేరలేదు.

విరాట్, రోహిత్‌ల తర్వాతి సూపర్‌స్టార్ వచ్చేశాడు..

యువ ఆటగాడిపై క్లూసెనర్ ప్రశంసలు!



-సూర్యవంశీనే భారత క్రికెట్ తర్వాతి సూపర్‌స్టార్ అన్న క్లూసెనర్

-గిల్ సరైన నాయకుడని మాజీ ఆల్‌రౌండర్ ప్రశంస

-బ్యాటర్, కెప్టెన్ పాత్రలను వేరుగా చూడాలని గిల్‌కు సూచన

-కోహ్లీ, రోహిత్ వీడ్కోలు ఆటకు ముగింపు కాదని వ్యాఖ్య

-సచిన్ రికార్డులకూ సవాళ్లు ఎదురవుతున్నాయని గుర్తుచేసిన క్లూసెనర్

-యువ ఆటగాళ్లతో భారత క్రికెట్ భవిష్యత్తు బాగుంటుందని వ్యాఖ్య

-కెప్టెన్సీ నిరంతరం నేర్చుకునే ప్రక్రియ అని వెల్లడి

భారత క్రికెట్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ శకం తర్వాత ఎవరు ఆ స్థాయికి ఎదుగుతారనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత క్రికెట్ తర్వాతి సూపర్‌స్టార్ ఇప్పటికే వచ్చేశాడని, యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి పేర్కొన్నాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ భారత జట్టును చాలా ఏళ్ల పాటు ముందుండి నడిపించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు.అబుదాబి టీ10 లీగ్‌లో అరేబియన్ ఏసెస్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తున్న క్లూసెనర్.. ఓ కార్యక్రమం సందర్భంగా ఐఏఎన్ఎస్‌తో మాట్లాడాడు. కోహ్లీ, రోహిత్ భారత క్రికెట్‌కు చేసిన సేవలను గుర్తు చేస్తూనే, దిగ్గజ ఆటగాళ్లు తప్పుకున్నంత మాత్రాన ఆట ఆగిపోదని అన్నాడు."విరాట్, రోహిత్ గతంలో ఎంత గొప్పగా ఆడినా.. సరైన సమయం వచ్చినప్పుడు వారు ఆటకు వీడ్కోలు పలకాల్సిందే. కానీ క్రికెట్ గొప్పదనం ఏమిటంటే.. అది నిరంతరం కొనసాగుతుంది. ఒక్కోసారి మరింత బలపడుతుంది కూడా" అని క్లూసెనర్ పేర్కొన్నాడు.సచిన్ టెండూల్కర్ రికార్డులను ఎవరూ బద్దలు కొట్టలేరని గతంలో అనుకునేవారని, కానీ ఇప్పుడు ఆ రికార్డులకు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయని గుర్తు చేశాడు. ఆటగాళ్లు వస్తుంటారు, వెళుతుంటారని.. దిగ్గజాలు ఆటకు దూరమైనప్పుడు బాధ కలిగినా, వారి స్థానంలోకి రావడానికి యువకులు సిద్ధంగా ఉంటారని వివరించాడు.గిల్‌పై విశ్వాసం శుభ్‌మన్ గిల్‌ను క్లూసెనర్ ప్రశంసలతో ముంచెత్తాడు. బ్యాటర్‌గా గిల్ అద్భుతమైన ఆటగాడని, నాయకుడిగా కూడా తనదైన ముద్ర వేయగలడని అన్నాడు. అయితే బ్యాటర్‌గా తన పాత్రను, కెప్టెన్‌గా తన బాధ్యతలను వేర్వేరుగా చూడటం గిల్‌కు కీలకమని సూచించాడు."గిల్ సరైన వ్యక్తి అనే విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు. బ్యాటింగ్‌లో అతడు అద్భుతమైన సూపర్‌స్టార్. బ్యాటర్‌గా, కెప్టెన్‌గా వేర్వేరు పాత్రలను నిర్వహించడం గిల్ నేర్చుకోవాలి. గొప్ప కెప్టెన్లంతా ఈ విషయంలో విజయం సాధించారు" అని తెలిపాడు.కెప్టెన్సీ అనేది నిరంతరం నేర్చుకునే ప్రక్రియ అని, అనుభవజ్ఞులైన నాయకులు కూడా రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటారని క్లూసెనర్ పేర్కొన్నాడు. సీనియర్ల సలహాలు తీసుకుంటూ గిల్ తన నాయకత్వ శైలిని అభివృద్ధి చేసుకోవాలని అభిప్రాయపడ్డాడు. అతడు రాబోయే ఎన్నో ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు ధైర్యంగా, లక్ష్యంతో సేవలందిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.తర్వాతి తరం సిద్ధంగా ఉంది! కోహ్లీ, రోహిత్ వంటి ఆటగాళ్లు జట్టుకు దూరమైతే ఏర్పడే ఖాళీని భర్తీ చేయడం ఏ జట్టుకైనా సవాలేనని క్లూసెనర్ పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికా కూడా గతంలో తన దిగ్గజ ఆటగాళ్ల విషయంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొందని గుర్తు చేశాడు. అయితే ఆటగాళ్ల రిటైర్మెంట్లను క్రికెట్‌కు ముప్పుగా చూడకూడదని, అది ఆటలో సహజమైన పరిణామమని పేర్కొన్నాడు.భారత క్రికెట్‌లో తదుపరి తరం ఆటగాళ్లు ఇప్పటికే ఎదుగుతున్నారని చెప్పడానికి వైభవ్ సూర్యవంశీనే ఉదాహరణగా చూపించాడు. "భారత్ తర్వాతి సూపర్‌స్టార్ కోసం ఎక్కడికో చూడాల్సిన అవసరం లేదు. సూర్యవంశీ లాంటి యువ ఆటగాడు మన ముందే ఉన్నాడు"

ఏఐటీఏ ఎన్నికల్లోకి సానియా, భూపతి... లియాండర్ పేస్ అధ్యక్ష ఆశలకు గండి!

భారత టెన్నిస్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దిగ్గజ క్రీడాకారులు సానియా మీర్జా, మహేశ్ భూపతి అఖిల భారత టెన్నిస్ సంఘం (ఏఐటీఏ) పరిపాలనలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు, అధ్యక్ష పదవిని ఆశించిన మరో లెజెండ్ లియాండర్ పేస్ అనూహ్యంగా రేసు నుంచి తప్పుకున్నట్టయింది.వివరాల్లోకి వెళితే, ఏఐటీఏలో స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ అవుట్‌స్టాండింగ్ మెరిట్ (ఎస్ఓఎం) ప్రతినిధుల ఎన్నిక కోసం సానియా, భూపతి నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, అధ్యక్ష పదవికి పోటీ చేస్తారని భావించిన లియాండర్ పేస్ మాత్రం నామినేషన్ వేయలేదు. ఏఐటీఏ సవరించిన నిబంధనల ప్రకారం, అధ్యక్ష పదవికి పోటీ చేయాలంటే ఎస్ఓఎం ప్రతినిధిగా ఎన్నికై ఉండాలి లేదా గతంలో కార్యవర్గంలో పనిచేసి ఉండాలి. ఈ రెండు అర్హతలు లేని పేస్‌కు ఎస్ఓఎం ఎన్నికల ద్వారా రావడం ఒక్కటే మార్గం. కానీ పేస్ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో అధ్యక్ష పదవికి అనర్హుడయ్యాడు. గతంలో బెంగాల్ టెన్నిస్ సంఘం పేస్‌ను అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే.సానియా, భూపతితో పాటు అంకితా భాంబ్రి, ప్రస్తుత డేవిస్ కప్ కోచ్ ఆశుతోష్ సింగ్, విశాల్ ఉప్పల్ సహా మొత్తం 8 మంది మాజీ ఆటగాళ్లు ఎస్ఓఎం ఎన్నికల బరిలో నిలిచారు. క్రీడా సమాఖ్యల నిర్వహణలో మాజీ ఆటగాళ్లకు ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దీని ప్రకారం నలుగురు ఎస్ఓఎం ప్రతినిధులను జనరల్ బాడీకి, ఇద్దరిని ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నుకుంటారు.ఈ పరిణామంపై మహేశ్ భూపతి స్పందిస్తూ, "ప్రతి క్రీడా సమాఖ్యకు ఉన్నత స్థాయిలో ఆడిన ఆటగాళ్ల సేవలు అవసరం. బ్యాడ్మింటన్‌లో గోపీచంద్ చేసిన మార్పులే దీనికి ఉదాహరణ" అని తెలిపారు. నవంబర్ 7న ఎస్ఓఎం ఎన్నికలు, నవంబర్ 27న ఏఐటీఏ ప్రధాన ఎన్నికలు జరగనున్నాయి.



ప్రజావీక్షణం
దినపత్రిక

అ' మూవీ నవంబరు 12న విడుదల



రాహుల్ విజయ్, అర్చన అయ్యర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'అ' ('ంఊ) ' సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొంది. అడివి శేష్ విడుదల చేసిన సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన రావడంతో పాటు. 'బ్లడీ హంగర్' పేరుతో విడుదల చేసిన ఈ చిత్రం గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. ఇటీవల విడుదల చేసిన ఇదేనా ఇదేనా అనే లిరికల్ వీడియో సాంగ్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రాన్ని మొదట అక్టోబర్ 30న థియేట్రికల్ చేయాలనుకున్నారు. అయితే ఏ విషయంలోనూ కాంప్రమైజ్ కానీ ఈ చిత్ర మేకర్స్ చిత్రాన్ని నవంబరు 12న గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మేకర్స్ విడుదల తేది కోసం రిలీజ్ చేసిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది.డెబ్యూ ప్రొడక్షన్ హౌస్‌లు స్టార్ బాక్స్ స్టోరీస్, రిపుల్ స్టైడ్ స్టూడియోస్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ మిస్టిరీయస్ ఇన్వెస్టిగేషన్ డ్రామా థ్రిల్లర్ ను కనకరావు తొనంగి, అభిషేక్ కె, ప్రముఖ ఎడిటర్ గ్యారీ ఃఊ నిర్మిస్తున్నారు. సాయి బాలి దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈదర్శకుడు సాయి బాలి మాట్లాడుతూ " అందరి సపోర్ట్‌తో బెస్ట్ అవుట్ పుట్ ఇచ్చానని నమ్ముతున్నాను , టైటిల్ చుట్టు ఉన్న అమ్మాయి.. అదృశ్యం.. అన్వేషణ, అనుమానం.. అసాంఘీకం... అమానుషం ఈ పదాల మధ్యే ఈ కథ మొత్తం ఉంది. రాహుల్ విజయ్‌ను ఓ సీన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా ఈ సినిమాలో కనిపిస్తాడు. ఇన్వెస్టిగేషన్ డ్రామాలో ఆయన కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్ ఉంటుంది. నవంబరు 12న విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది ' అన్నారు.నిర్మాతలు మాట్లాడుతూ " విభిన్నమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చే విధంగా రూపొందిన చిత్రమిది. రాహుల్ విజయ్ కెరీర్‌లో ఈ సినిమా మైల్ స్టోన్‌గా నిలుస్తుంది. ఈ సినిమా నవంబరు 12న ఫర్‌ఫెక్ట్ ప్లాన్‌తో విడుదల కాబోతుంది.' అ' మిస్టిరీయస్ ఇంట్రెస్టింగ్ ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్‌గా మీ అందరికి థ్రిల్స్‌ను పంచబోతుంది ' అన్నారు.మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, అభినవ్ వి. కునపరెడ్డి, గ్యారీ ఃఊ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మిస్టరీ, ఎమోషన్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా 'ంఊ' తెరకెక్కుతున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. అక్టోబర్ 30న థియేటర్లలోకి రానున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచబోతుంది.నటీనటులు: రాహుల్ విజయ్, అర్చన అయ్యర్, జాన్ విజయ్, సుధర్శన్, మిర్చి కిరణ్, బిత్తిరి సత్తి, దయానంద్ రెడ్డి.

'భోగి'లో అనుపమ డబ్బింగ్ అద్భుతం..

1960ల యాసలో అదరగొట్టిందన్న సంపత్ నంది!



-శర్వానంద్ హీరోగా పీరియడ్ యాక్షన్ డ్రామాగా 'భోగి'

-కందుల సులోచన రాణి పాత్రలో అనుపమ పరమేశ్వరన్

-'భోగి'లో అనుపమ డబ్బింగ్‌పై దర్శకుడు సంపత్ నంది ప్రశంసలు

-1960ల నాటి యాసను అద్భుతంగా పలికిందన్న దర్శకుడు

నవంబర్ 12న పాన్-ఇండియా స్థాయిలో సినిమా విడుదల

యంగ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో, దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'భోగి'. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న అనుపమ పరమేశ్వరన్‌పై దర్శకుడు సంపత్ నంది ప్రశంసల వర్షం కురిపించారు. సినిమాలోని తన పాత్రకు అనుపమ సొంతంగా డబ్బింగ్ చెప్పడమే కాకుండా, అత్యంత కష్టమైన యాసను కూడా అద్భుతంగా పలికిందని కొనియాడారు.సోమవారం, అనుపమ డబ్బింగ్ చెబుతున్న ఒక వీడియో క్లిప్‌ను సంపత్ నంది తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "1960ల నాటి గ్రామీణ యాసలో డబ్బింగ్ చెప్పడం అంత సులభం కాదు. కానీ, అనుపమ చాలా సునాయాసంగా చేసి చూపించింది. కందుల సులోచన రాణి అద్భుతం" అంటూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నవంబర్ 12న విడుదల చేయనున్నట్లు కూడా ఆయన స్పష్టం చేశారు.'భోగి' చిత్రంలో అనుపమ 'కందుల సులోచన రాణి' అనే ఒక విభిన్నమైన పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ఆమె క్యారెక్టర్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రామీణ యువతిగా, కాళ్లకు చెప్పులు లేకుండా మట్టి దారిలో నడుస్తూ, తలపై మోదుగ ఆకులతో నిండిన బుట్టతో కనిపించిన ఆమె లుక్ పాత్రపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో ఆమె ప్రకృతితో మమేకమై జీవించే, మోదుగ ఆకులతో విస్తరాకులు కుట్టి జీవనం సాగించే మహిళగా కనిపించనుందని సమాచారం.1960ల నేపథ్యంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ కల్పిత గ్రామంలో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా 'భోగి' రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలో శర్వానంద్ 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా, డింపుల్ హయతి మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైనర్‌గా, కిశోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రాఫర్‌గా, భీమ్స్ సిసిరోలియో సంగీత దర్శకుడిగా పనిచేస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో నవంబర్ 12న పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

'ట్రోలర్లకు రష్మిక గట్టి సమాధానం

'వెయ్యిసార్లేంటి.. వెయ్యిసార్లైనా పెళ్లి చేసుకోమని అడుగుతా!'..



విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకోవాలని వందసార్లు అడిగానన్న వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలకు నటి రష్మిక మందన్న గట్టిగా బదులిచ్చింది. తన ప్రేమ, పెళ్లి గురించి ఇతరులు తీర్పులు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తన జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు తనకు ఉందని, విజయ్‌ను మళ్లీ మళ్లీ ఎంచుకుంటానే ఉంటానని చెప్పింది. 'వెయ్యిసార్లైనా ఇదే నిర్ణయం తీసుకుంటా.. వందసార్లు అనేది పెద్ద విషయమే కాదు' అంటూ ట్రోలర్లకు సమాధానమిచ్చింది. ఇటీవల 'కాఫీ విత్ కరణ్-9' కార్యక్రమానికి సంబంధించిన ప్రోమోలో రష్మిక, విజయ్ తమ పెళ్లి గురించి మాట్లాడారు. తాను పెళ్లి చేసుకుందామని విజయ్‌ను ఏడాది పాటు అడిగానని రష్మిక చెప్పింది. దాదాపు వందసార్లు అడిగిన తర్వాతే విజయ్ అంగీకరించాడన్న విషయం చర్చకు దారితీసింది. విజయ్ ఆమెను అవమానించాడంటూ కొందరు సోషల్ మీడియాలో విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో రష్మిక తన సోషల్ మీడియా పోస్ట్‌తో స్పందించింది. తమ మధ్య ప్రేమ అనేది పెళ్లి ప్రపోజల్, ఉంగరం తొడగడం వంటి విషయాలకే పరిమితం కాదని రష్మిక తెలిపింది. జీవితాన్ని కలిసి నిర్మించుకోవడమే అసలైన విషయమని పేర్కొంది. తాను భావోద్వేగాలతో నిర్ణయాలు తీసుకునే వ్యక్తినని, విజయ్ మాత్రం అన్ని కోణాల్లో ఆలోచిస్తాడని చెప్పింది. ఈ భిన్నత్వమే తమ బంధానికి బలమని వివరించింది.కష్టాల్లోనూ అతడే తోడుగా ఉన్నాడుతనకు కష్టాలు ఎదురైనప్పుడు విజయ్ అండగా నిలిచాడని రష్మిక చెప్పింది. ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చినా, ఆందోళనతో నిద్రలేచినా తన పక్కన అతడే ఉన్నాడని తెలిపింది. కొన్నేళ్ల క్రితం తాను కష్టకాలాన్ని ఎదుర్కొన్నప్పుడు విమర్శలు చేస్తున్నవారు తనకు తోడుగా లేరని, విజయ్ మాత్రం అండగా నిలిచాడని పేర్కొంది. ప్రస్తుతం తాను ఎంతో సంతోషంగా, సంతృప్తిగా ఉన్నానని చెప్పింది.తన కుటుంబం గురించి తెలియకుండా వ్యాఖ్యలు చేయడాన్ని రష్మిక తప్పుబట్టింది. తనను ఎంతైనా విమర్శించవచ్చని, కానీ కుటుంబ సభ్యుల గురించి మాట్లాడటం సరికాదని స్పష్టం చేసింది. స్త్రీవాదం అంటే ఇతరులను కించపరచడం కాదని, తమ జీవితాలను తామే నిర్ణయించుకునే స్వేచ్ఛ కలిగి ఉండటమని పేర్కొంది. తమ జీవితాన్ని తమకు నచ్చినట్లు జీవిస్తున్నామని, విజయ్‌ను ఎంచుకున్నందుకు సంతోషంగా ఉన్నానని తెలిపింది.

నా బ్రెయిన్ వాడలేదు.. సీత పాత్రపై సాయిపల్లవి ఇంట్రెస్టింగ్ కామెంట్స్



డ్యాన్సర్‌గా, నటిగా తమిళం, మలయాళంతోపాటు తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది సాయిపల్లవి. డైరెక్టర్ ఇచ్చిన పాత్రకు ప్రాణం పోయాలంటే సాయిపల్లవి తర్వాతే ఎవరైనా అని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న సినిమాలు చేసే సాయిపల్లవి ప్రస్తుతం బాలీవుడ్ మాగ్నమ్ ఓపస్ ప్రాజెక్టు రామాయణలో సీతగా నటిస్తుందని తెలిసిందే.దర్శకుడు ఇచ్చిన ఏ రోల్ అయినా సరే తన మార్క్ యాక్టింగ్ ఉండేలా చూసుకుంటుంది సాయిపల్లవి. ఈ బ్యూటీ బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోర్‌పతి షోలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. తాను రెగ్యులర్‌గా పోషించే పాత్రల కంటే భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న సీత పాత్రను పోషించే అవకాశం రావడం గొప్ప బాధ్యత అని చెప్పింది సాయిపల్లవి.'నేను పోషించిన ప్రతీ పాత్రకు నా వెర్షన్‌తోపాటు ఇన్‌పుట్స్ ఇచ్చేదాన్ని. కానీ సీత పాత్ర పోషిస్తున్న సమయంలో అంతటి పవిత్రమైన వ్యక్తిత్వం కలిగిన పాత్ర నుంచి నేనేం పొందగలనో అనే దాని గురించి మాత్రమే ఆలోచించాను. నేను నా బుర్రను (మెదడు) అస్సలు ఉపయోగించలేదు.

బ్లాస్ట్ సినిమాతో ఎలాంటి కనెక్షన్ లేదు..

'ఆదర్శకుటుంబం' హీరోయిన్ శ్రీనిధి శెట్టి



యాక్షన్ హీరో అర్జున్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం బ్లాస్ట్ (ఎక్స్‌ిఖర్). తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ హీరోగా నటిస్తోన్న మూవీ ఆదర్శకుటుంబం. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే బ్లాస్ట్, ఆదర్శకుటుంబం ఒకే పంథాలో సాగుతాయని.. రెండు సినిమాల స్టోరీలైన్ ఒకటే అంటూ కొన్నాళ్లుగా నెట్టింట పుకార్లు రౌండప్ చేస్తున్నాయి.ఈ గాసిప్స్‌పై ఆదర్శకుటుంబం హీరోయిన్ శ్రీనిధి శెట్టి క్లారిటీ ఇచ్చింది. 'నేను బ్లాస్ట్ సినిమా చూశాను. ఆదర్శకుటుంబం, బ్లాస్ట్ చిత్రానికి ఎలాంటి కనెక్షన్ ఉండదు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ ఒకేలా ఉన్నాయని అనిపించడం సాధారణంగా జరిగేదేనంటూ' చెప్పుకొచ్చింది. శ్రీనిధి శెట్టి కామెంట్స్‌తో పుకార్లకు ఫుల్‌స్టాప్ పడింది.ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. దేవ్‌యానీ శర్మ, యువినా పార్థవి, నివేదా పేతురాజ్, నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేశ్, రాజా ప్రజ్వల్, బ్రహ్మాజీ, రఘుబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com